ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 571 ★★★ Telephone: 1343

చందారేట్లు

	ఏజెంట్ ద్వారా	పోస్టుద్వారా
	రూ. కా.	రూ. కా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.80
ఒక మాసానికి	2.40	2.65

మేనేజర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 120317

"ఆల్విన్స్" స్టీలు ఫర్నిచరుకు
ఈ దిగువ పట్టణములలో స్టాకిస్టులు కావలెను.
గుడివాడ, ఏలూరు, తెనాలి, మచిలీపట్టణము.
వివరములకు వ్రాయగోరెదము.
డిస్ట్రిబ్యూటర్స్: ఫోన్ నెం. 498
పద్మజ కమ్మర్షియల్ కార్పొరేషన్
H.O. గవర్నరుపేట, విజయవాడ-2

సంవుటి 3 :: సంచిక 330 | విజయవాడ, జూన్ 12, 1963 బ.ధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

అమెరికాలో ఫెడరల్, స్థానిక ప్రభుత్వాల సంఘర్షణ తప్పదా?

యూనివర్శిటీలో నీగ్రోల ప్రవేశాన్ని నిరోధించ వలదన్న ప్రెసిడెంట్ కెనెడీ విజ్ఞప్తికి

అలబామా గవర్నర్ తిరస్కృతి

టుస్కలూసా యూనివర్శిటీ చుట్టుపక్కల సైన్యం కాపలా

వాషింగ్టన్, జూన్ 11—

అలబామా విశ్వవిద్యాలయంలో నీగ్రోలు ప్రవేశించే సమయంలో అక్కడ వుండవలదని ఆ రాష్ట్ర గవర్నర్ జార్జి వాలెస్‌కు ప్రెసిడెంట్ కెనెడీ నిన్న ఒక తీవ్రమైన హెచ్చరిక చేశారు.

ప్రెసిడెంట్ కెనెడీ విజ్ఞప్తిని గవర్నర్ వాలెస్ తిరస్కరించడానికి నిర్ణయించడంతో టుస్కలూసాలోని యూనివర్శిటీ చుట్టూ పదిహేను వందలమంది సైనికులు, పోలీసులు కాపలా వుంచబడినారు.

అలబామా విశ్వవిద్యాలయంలో నేడు ఇద్దరు నీగ్రోలు ప్రవేశించేటప్పుడు తాను అక్కడే వుండి, వారి ప్రవేశాన్ని నిరోధించగలనని జాతి విద్వేషాన్ని ప్రచారం చేస్తున్న ఆ రాష్ట్ర గవర్నర్ జార్జివాలెస్ ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

అలాంటి తర్క పరిణామాలను గురించి మోచించుకొనవలసిందిగా హెచ్చరిస్తూ జార్జి వాలెస్‌కు శ్రీ కెనెడీ ఒక టెలిగ్రామ్ పంపారు.

నీగ్రోలు ప్రవేశించకుండా యునివర్శిటీ భవనం ముఖ ద్వారంలో తానే స్వయంగా నిలబడగలనని జార్జివాలెస్ ప్రకటించిన కొద్ది గంటలలోనే కెనెడీ ఈ టెలిగ్రామ్ పంపారు.

కేవలం శ్వేత జాతీయులు మాత్రమే వుండే యూనివర్శిటీలో నీగ్రో విద్యార్థులను కూడా చేర్చుకొనవలసిందిగా ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పును అమలుజరపడానికి ఫెడరల్ ప్రభుత్వానికి గల హక్కులను పరిశీలించడానికి శ్రీ వాలెస్ తర్క వుద్దేశించబడినట్టు కాబోలు అర్థమవుతున్నది.

ఈ అలబామా యూనివర్శిటీ చుట్టూ నేషనల్ గార్డ్స్‌ను కావలావుంచినట్టు వాలెస్ నిన్న కెనెడీకి తెలియజేశారు.

విశ్వవిద్యాలయంలో ప్రవేశించే ఇద్దరు నీగ్రో విద్యార్థులు, గవర్నరు వాలెస్ నేడు టుస్కలూసా రానున్నారు. విశ్వవిద్యాలయం చుట్టూ నేషనల్ గార్డ్సు కావలి కాస్తున్నారు.

ఇంతవరకు పోలీసులు వదిహేనుగురు సాయుధులైన శ్వేతజాతీయులను అరెస్టుచేసి వారిని నిరాయుధులను చేశారు.

అలబామా రాజధాని మాంట్ గోమరీ నుంచి నేడు టుస్కలూసా విశ్వవిద్యాలయానికి గవర్నరు వాలెస్ వస్తున్నారు. నీగ్రో విద్యార్థులు జేమ్స్‌హార్డ్, విలియమ్ హాటిన్ మొన్నరాత్రి న్యూయార్కులో బయలుదేరారు.

ఈ విద్యార్థులకు రక్షణగా అమెరికా సైనికులు రావచ్చునట.

ఇండియా కాలమానం ప్రకారం నేటి రాత్రి పదిగంటలకు గవర్నర్ వాలెస్ టుస్కలూసాకు రావలసి వున్నది.

ఆ సమయంలోనే ఇద్దరు నీగ్రో విద్యార్థులు యూనివర్శిటీలో చేర్చుకొన బడుతారు వీరికి రక్షణగా 20 లేదా 30 మంది ఫెడరల్ మార్షల్స్, న్యాయశాఖ అధికారులు అడుగుపెట్టి వస్తారు.

అప్పుడేమి జరుగుతుందో వేచి చూడవలసిందే.

యూనివర్శిటీ ప్రాంగణంలో ప్రవేశించవలదని ప్రెసిడెంట్ కెనెడీ తనకు చేసిన విజ్ఞప్తిని తిరస్కరించడానికి గవర్నర్ వాలెస్ నిర్ణయించుకున్నారు.

నీగ్రో విద్యార్థులను యూనివర్శిటీలో చేర్చడానికి తాము చేతనైనదంతా చేయగలమని ఫెడరల్ న్యాయశాఖ ప్రకటించి చెప్పారు. అవసరమైతే, సైన్యాలను పిలవగలమని ఆయన చెప్పారు.

పదిహేను వందల మంది సైనికులలో ఎనిమిది వందల మంది రాష్ట్ర, స్థానిక పోలీసులు. వీరికి తోడుగా ఏడు వందల మంది నేషనల్ గార్డ్సు వున్నారు. ఈ యూనివర్శిటీలోకి ప్రజలు ప్రవేశించకుండా వారు నిరోధిస్తారు.

టుస్కలూసా జనాభా 60 వేలు ఈ పట్టణం నేడు ప్రశాంతంగానే వున్నప్పటికీ ఉద్రిక్త పూరిత వాతావరణం ఏర్పరిచింది తాను యూనివర్శిటీ ప్రాంతంలో వుండడం వల్లనే అక్కడ జాతి ఏర్పడుతుందని గవర్నర్ వాలెస్ అంటున్నారు.

విన్న ఫెడరల్, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మధ్య జరిగిన సమావేశం సుహృద్భావ యుతంగా వున్నదని చెప్పబడుతున్నది.

విన్నరాత్రి నిద్రించడానికి ముందు గవర్నరు వాలెస్ ఒక ప్రకటన చేస్తూ నీగ్రో విద్యార్థుల ప్రవేశాన్ని నిరోధించడానికి తాను యూనివర్శిటీ సింహద్వారంలో నిలబడుతానని పునరుద్ఘాటించారు

యూనివర్శిటీ ధర్మకర్తల సంఘంకూడా ఒక తీర్మానంలో గవర్నర్ వాలెస్ వైఖరిని సమర్థించింది.

జూన్ ఆరవ తేదీన ప్రధాని నెహ్రూ అధ్యక్షతను న్యూఢిల్లీలో జరిగిన హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆరవ వార్షిక సాధారణ సమావేశం సందర్భంలో తీసిన ఫొటో.

"వర్గ విభేదాలు విడనాడితేనే మానవుని మనుగడ"

—న్యూయార్క్ సభలో రాష్ట్రపతి వివరణ

న్యూయార్క్, జూన్ 11—

ఆధునిక ప్రపంచంలో సుఖజీవనానికి పీలుగా వర్గ విభేదాలను విడనాడ వలసిందిగా రాష్ట్రపతి రాధాకృష్ణన్ నిన్న వివిధ దేశాలవారికి విజ్ఞప్తి చేశారు.

న్యూయార్క్‌లోవాల్డార్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో తన గౌరవార్థం జరిగిన ఒక పెద్ద విందులో ఆయన ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

"సంకుచిత వర్గ విభేదాలను విడనాడి, మానవజాతి ఒకే కుటుంబంగా మారినవాడే అది మనగలుగుతుంది; అప్పుడే ఈ ప్రపంచంలో సుఖజీవనం సాధ్యం కాగలదు.

ఆసియా సౌనైటీ అధ్యక్షుడు జాన్ రాక్‌ఫెల్లర్ రాష్ట్రపతికి స్వాగతం చెబుతూ మేధ, హృదయాల లక్షణాలు మేళవించిన కొద్దిమంది నాయకులలో ఆయన ఒకరని వర్ణిస్తుతిందారు

వర్ణముఖ గాయనీమణి కుమారి మేరియన్ ఆండర్సన్ శ్రావ్యంగా గేయాలాపన చేశారు

అనైక్యం, అనుమానాలు నవ ప్రపంచ నిర్మాణానికి అవరోధాలుగా ఎలుగుతున్నవని కుమారి ఆండర్సన్ పాడిన పాటలో పేర్కొనబడింది. ఈ దుర్లక్షణాలను మనం నిర్మూలించాలని ఆయన చెప్పారు.

రాజకీయ, ఆర్థిక శక్తులు మానవులను విడదీస్తుండగా, కళా సాహిత్యాలు వారిని ఏకం చేస్తున్నదని ఆయన అన్నారు.

అన్ని మతాలలోను, సంస్కృతులలోను వున్న మంచిని ఆవగాహన చేసుకుని అంతర్జీవనం చేసుకునే స్వభావాన్ని ఇండియా మూడువేల సంవత్సరాలకు పైగా అలవాటు చేసుకున్నదని ఆయన అన్నారు.

నేడు ఇండియాలో వివిధ మతాలు, సంస్కృతులు, భాషలు ఆదరాలు గల 48 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారని వీరి మధ్య ఎలాంటి సంఘర్షణ లేదని ఆయన నిశదీకరించారు.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు

ఆధునిక పద్ధతులతో పురోగమించాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్బోధ

న్యూయార్క్, జూన్ 11— కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు తమ వెనుక బడిన తనానికి ఇకముందు ఎంత మాత్రం కలిగినట్టు తేలిందన్నారు.

నిందింపగూడదని, ఆధునిక పద్ధతులను అవలంబించడం ద్వారా తమ ప్రజల జీవనస్థితిని మెరుగు పరచడానికి అవి ఎంతో కృషి చేయాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ పేర్కొన్నారు.

సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించిన తర్వాత ఆఫ్రో-ఆసియా రాజ్యాల ప్రతినిధుల సమావేశంలో శ్రీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు గతంలో వలసత్వానికి గురి అయినవని, తమ బలహీనతకు ఇతరులను నిందించడం జరుగుతున్నదని. అందువల్ల ఇకముందు ప్రపంచంలోని ఇతర రాజ్యాలలోపాటు ముందంజ వేయడానికి ఈ దేశాలు ఆధునికవిధానాలను అవలంబించాలని తెలియజేశారు.

హైదరాబాద్ కార్పొరేషన్

పదవీకాలం హెచ్చించాలని తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్ జూన్. 11 — స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం నిన్న సాయంత్రం, ఇక్కడ డిప్యూటి మేయర్ శ్రీ జయరాజు అధ్యక్షతన జరిగింది.

హైదరాబాద్ కార్పొరేషన్ పదవీకాలాన్ని నాలుగేండ్లనుంచి ఆయిదేండ్లకు పెంచుతూ కార్పొరేషన్ చట్టంలో, అరవై సెక్షన్‌లోని ఒకటవక్లాజుకు అవసరమైన సవరణ చేయాలని ప్రభుత్వ దృష్టికితెస్తూ న్యాయ, కార్మిక ఉపసంఘం రూపొందించిన తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించారు.

తీర్మానం ఆమోదానికి ముందు తర్కం తీవ్రంగా సాగాయి.

పశ్చిమ బెంగాల్ మంత్రిణి కుమారి అభామైతి జూన్ 10వ తేదీన మాట్లాడుతూ, రాష్ట్రంలో బంగారం కంట్రోల్ ఉత్తరువు కారణంగా ఏర్పడిన పరిస్థితి గురించి రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు జరపగా దాదాపు 20,000 స్వర్ణకారుల కుటుంబాలకు సమస్యలు ఏర్పడినట్టు తేలిందని చెప్పారు.

బ్రహ్మపుత్రకు ఉధృతంగా వరద

24 గంటలలో నీటిమట్టం 16 అంగుళాలు పెరిగినట్టు వార్త

గౌహతి, జూన్ 11— గత కొలది రోజులుగా ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నందువల్ల బ్రహ్మపుత్ర, దాని ఉపనదులకు వరద ఉధృతంగా వచ్చినట్టు ది బూషర్‌నుంచి వచ్చిన వార్తలు తెలియజేస్తున్నవి.

డిబ్రూషర్‌వద్ద నిన్న సాయంకాలం బ్రహ్మపుత్ర నీటిమట్టం 341.30 అడుగులు వుంది. గత 24 గంటలలోను నీటిమట్టం 16 అంగుళాలు పెరిగింది.

గౌహతివద్ద రెండు ప్రాంతాలలో నది దక్షిణ భాగంలోవున్న వరదకట్ట కోసుకొని పోయింది

ఒడ్డు కోతను నివారించడానికి వత్వరమే అవసరమైన కర్యలను తీసికొనవని పట్టణంలో గౌహతికి స్ట్రాంగ్‌రోడ్డుకు ప్రమాదం వాటిల్లగలదని ప్రజలు భీతిల్లుతున్నారు.

ప్రొఫూమో అవినీతి కేసు

దర్యాప్తు జరపవలసిందిగా తన న్యాయ సలహా దారునికి మాక్మిలన్ ఆదేశం

లండన్, జూన్ 11—ప్రొఫూమో అవినీతి కేసును గురించి దర్యాప్తు జరపి ఒక నివేదికను సమర్పించ వలసిందిగా బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ తన న్యాయసలహా దారుడైన లార్డ్ డిల్‌హార్న్‌ను కోరారు.

మే నెలాఖరులో తాను స్కాట్లండ్ ప్రయాణమై వెళ్ళే ముందుగా ఈ కేసుపై దర్యాప్తు జరపవలసిందని శ్రీ మాక్మిలన్ సూచించినట్టు తలుస్తున్నది.

యుద్ధశాఖ మంత్రి అయిన శ్రీ జాన్ ప్రొఫూమో తన పదవికి రాజీనామాయిస్తూ క్రిస్టియన్ కీలర్ అనేవిడితో తనకు ఎటువంటి సంబంధం లేదని పార్లమెంటులో తప్పుదోవ పట్టించాడని అంగీకరించారు.

డాక్టర్ స్టీఫెన్‌వార్డు విచారణ

ప్రొఫూమో అవినీతి కేసుకు సంబంధించిన డాక్టర్ స్టీఫెన్‌వార్డ్‌ను వారంరోజుల పాటు నిర్బంధంలో వుంచుతూ విన్న తీర్పు యిచ్చారు వ్యభిచార వృత్తిద్వారా జీవిస్తున్నాడన్న ఆరోపణపై పోలీసులు ఆయనను అరెస్టుచేసి, బెయిలును ఇవ్వడానికి నిరాకరించారు.

అధికార భాషల బిల్లుకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభం—డి. ఎమ్. కె. నిర్ణయం

మద్రాసు, జూన్ 11—

హిందీ భాషేతర ప్రాంతాల ప్రజలపై హిందీని బలవంతంగా రుద్దడానికి ఉద్దేశించిన అధికార భాషల బిల్లు, ఇతర ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ప్రత్యక్ష చర్య ప్రారంభించాలని ద్రవిడ మున్నేట్ర కజగం జాతీయ మండలి నిశ్చయించింది

ద్రవిడ మున్నేటకజగం జాతీయమండలి మూడు రోజుల సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది.

తమిళ భాష హక్కుల పరిరక్షణకు, హిందీ విస్తరణ విధానాన్ని అరికట్టడానికి దక్షిణాది ప్రజలను రెండవ తరగతి పౌరులస్థాయికి దించివేయడానికి ఉద్దేశించిన కుట్రను విచ్ఛేదం చేయడానికి ప్రత్యక్ష చర్య అవసరమని ఈ సభకో తీర్మానించారు.

ఈ ప్రత్యక్ష చర్యకు అవసరమైన పథకం తయారుచేయడానికై రాష్ట్రీయ కార్యదర్శులు, నిర్వాహకులతో కార్యనిర్వహణ సంఘాన్ని నియమించి ఈ ఏడాది ఆగస్టులోగా పార్టీ ప్రధాన కార్యదర్శికి ఈ పథకం అందచేయవలసిందిగా ఈ సభ ఆదేశించింది.

ఈ తీర్మానాలను పత్రికలకు విడుదల చేసిన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఎన్ అన్నాదురై పత్రికలవారితో మాట్లాడుతూ, ఈ లక్ష్యసాధనకై ఏ రూపంలో కర్య తీసుకోవాలని అన్న విషయమై ఈ కమిటి సలహా నివ్వగలదన్నారు.

ఈ ఆందోళనలో ఇతర పక్షాలు చేరడానికి గల అవకాశాలను గురించి కూడా ఇది పరిశీలించగలదని ఆయన చెప్పారు.

డి. ఎం. కె. ఏర్పాటుచేసిన కార్యాచరణ సంఘం, శ్రీ రాజగోపాలాచారి, తాను పక్ష్యలుగాకల కేంద్ర భాషల మహాసభల మధ్య సామరస్యం సాధించేవానిగా తాను వ్యవహరించగలనని శ్రీ అన్నాదురై తెలిపారు.

ఆందోళన ఉధృతపడడానికి ముందు అధికార భాషల బిల్లుకు వ్యతిరేకంగా ప్రచారం జరపడానికి మూడు నెలల వ్యవధి అవసరమని కేంద్ర భాషల మహాసభ కోరిందని ఈ ప్రచార సమయంలో పూర్తి సహకారం ఇవ్వగలనని తాను మహాసభకు వాగ్దానం చేశానని ఆయన చెప్పారు.

తమిళం, ఇతర రాష్ట్రీయ భాషలు అధికార భాషలుగా కేంద్రంచే ఆమోదింపబడే వరకు ఇంగ్లీషును కేంద్ర అధికారభాషగా కొనసాగించాలని కోరుతూ డి. ఎం. కె. జాతీయమండలి సమావేశంలో మరొక తీర్మానం చేశారు.

వేర్పాటు ధోరణులను అరికట్టడానికి ఉద్దేశించిన రాజ్యాంగం 16 వ సవరణ బిల్లును ఖండిస్తూ, ఇది పౌరుల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించిందని మరొక తీర్మానంలో పేర్కొన్నారు.

సంవత్సరానికి అయిదువేల రూపాయలకు తక్కువ ఆదాయం వచ్చే వారికి నిర్బంధ పొదుపు పథకం మంచి మినహాయింపులు చాలని వేరొక తీర్మానంలో కోరారు.

ప్రస్తుతం బంగారం కంట్రోలు ఉత్తర్వుల్లో, పెక్కు దుస్పరిణామాలు వచ్చిందనందువల్ల దానిని తగు విధంగా సవరించాలని కోరారు.

ఆభరణాల తయారీకి మేలిమి బంగారం వినియోగించే విషయంలో పరిమితి వుండరాదని అయితే వ్యక్తుల దగ్గర వుండే బంగారం పై పరిమితి విధించవచ్చునని ఈ సభ సూచించింది

స్వర్ణకారులకు ప్రత్యామ్నాయ వృత్తులు కల్పించడానికై తగు కర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేయబడింది.

ప్రభుత్వ పన్నుల విధానాన్ని కూడా వారు తీవ్రంగా విమర్శించారు

స్వాతంత్ర్యం పెన్నిధి: దాని రక్షణ మన పవిత్ర విధి

21 మందితో బర్మా విమానం అదృశ్యం

రంగూన్, జూన్ 11—బర్మా ఎయిర్ వేస్ యూనియన్‌కు చెందిన ఒక డకోటా విమానం 21 మంది ప్రయాణీకులతో నిన్న మధ్యాహ్నం అదృశ్యమైంది. దాకోటా బర్మీస్ విమాన దళానికి చెందిన విమానాలు నేడు గాలించినవని తెలియవచ్చింది.

ఆ డకోటా విమానం నిన్న మధ్యాహ్నం రంగూన్‌లో బయలుదేరింది. అది మాండలే భామా, మిఖిలాల మీదుగా ఉత్తర బర్మాలోని పుటావోకు చేరవలసి వున్నది.

నిన్న మధ్యాహ్నం ఆ విమానం మంచి చేరిన తుకి సందేశం ప్రకారం వాతావరణం బాగా లేనందువల్ల పుటావోలో దిగడం సాధ్యం కాలేదని తెలుస్తున్నది. నేటి ఉదయం వరకు ఈ విమానం జాడ తెలియరాలేదు.

శ్రీ చెస్టర్‌బౌల్స్

ఇండియాలో కొత్త అమెరికన్ రాయబారిగా ప్రమాణస్వీకారం

వాషింగ్టన్, జూన్ 11— ఇండియాలో కొత్తగా అమెరికా రాయబారిగా నియమించబడిన శ్రీ చెస్టర్‌బౌల్స్ నిన్న విదేశాంగ శాఖ కార్యాలయంలో జరిగిన చిన్న ఉత్సవంలో ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ బౌల్స్ జూన్ 16వ తేదీన బయలుదేరి, పెక్కు మధ్య ప్రాచ్యదేశాలను సందర్శించి జులై 17వ తేదీనాటికి న్యూఢిల్లీ చేరుకోగలరు

శ్రీ చెస్టర్‌బౌల్స్ ఇప్పటివరకు ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికన్ వ్యవహారాలలో ప్రెసిడెంట్ కెనెడీకి ప్రత్యేక సలహాదారునిగా పనిచేశారు.

ఇప్పుడు శ్రీ బౌల్స్ శ్రీ జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ స్థానే ఇండియాలో అమెరికా రాయబారిగా నియమితులైనారు. శ్రీ గాల్‌బ్రేత్ హార్వర్డ్ యూనివర్శిటికి తిరిగివస్తారు.

శ్రీ బౌల్స్ 1951-1953 సంవత్సరాలలో ఇండియా, నేపాల్‌లలో అమెరికా రాయబారిగా వున్నారు.

సౌత్-ఈస్టర్న్ రైల్వేలో నాగపూరుకు సమీపాన దుర్గ్, కాంప్టీ మధ్య జంటరైలు మార్గం నిర్మించే పథకాన్ని మూడు దశలలో అమలుపరచడానికి నిశ్చయించినట్టు కలకత్తా వార్త.

ఇండియా, రష్యాలమధ్య వాణిజ్యాభివృద్ధికి కొత్త ఒడంబడిక

మాస్కో, జూన్ 11—

ఇండియా, సోవియెట్ యూనియన్‌ల మధ్య నిన్న ఇక్కడ జరిగిన ఒప్పందం ఫలితంగా ఇండియాతో ఎక్కువ వాణిజ్యం జరపుతున్న అయిదు దేశాలలో రష్యా ఒకటి కాగలదని భారత అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మనుభాయ్ షా నిన్న ఇక్కడ వెల్లడించారు.

సోవియెట్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరిగిన తర్వాత ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పినట్టు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

ఈ ఒప్పందం అయిదు సంవత్సరాల పాటు అమలులో వుంటుందని, దీని క్రింద ఏడాదికి సగటున ఉభయ దేశాల మధ్య 40 కోట్ల రూబుళ్ళ వ్యాపారం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

ఆరు సంవత్సరాల క్రితం సోవియెట్ యూనియన్, ఇండియాల మధ్య వాణిజ్యం లేదనే చెప్పవచ్చునని, ఈ వ్యవధిలోలో జరిగిన అభివృద్ధి అత్యద్భుతమైనదని ఆయన అన్నారు.

ఈ ఒప్పందం కుదరడానికి ముందు ఉభయ దేశాల ప్రతినిధులు అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చిందని ఆయన అన్నారు. ఈ ఒప్పందం ఉభయ దేశాల ప్రజల మధ్య సహకారాన్ని పెంపొందించగలదని శ్రీ మనుభాయ్ షా ఉద్ఘాటించారు.

ఈ దీర్ఘకాలిక ఒప్పందంపై శ్రీ మనుభాయ్‌షా, సోవియెట్ అంతర్జాతీయ వాణిజ్య మంత్రి నికోలాయ్ పాలావిచెవ్‌లు సంతకాలు చేశారని టాస్ తెలియజేసింది.

సోవియెట్ యూనియన్ పశ్చిమ ఉత్తర ప్రదేశాలకు ఇండియా పాదరక్షలు, తేయాకు, జనుము ఉత్పత్తులను, పొగాకు, మైకా, ఉన్ని, వస్త్ర, కాఫీ, సుగంధద్రవ్యాలను ఎగుమతి చేస్తుంది.

ఉభయ దేశాల మధ్య స్నేహ సహకారాలు పెంపొందాలన్న లక్ష్యంతో ఈ ఒప్పందం చేసుకొనడం జరిగిందని ఒక ప్రకటన వెలువడింది.

నేపాల్ రాజ్యసభలో మాజీమంత్రుల సభ్యత్వాల రద్దు

ఖట్మండూ, జూన్ 11 — నేపాల్ మాజీ మంత్రులయిన శ్రీ టంక ప్రసాద్ ఆచార్యకు, డాక్టర్ కె. ఐ. సింగ్‌కు, శ్రీ ఉపాధ్యాయకు రాజ్యసభలో వున్న సభ్యత్వాన్ని రాజు మహేంద్ర రద్దుచేశారు.

"ఇదుగో ఏంవేవ్, ఓయ్! చూడు, చుట్టా లొచ్చారు. ఓయ్, పిలిస్తే రావేం. ఇదిగో!"

1963 జూన్ 12 బుధవారం
శ్రీశోభకృతునామసంవత్సర
జ్యేష్ఠ బహుళ పంచమి
పంచమి : సా॥ 5-14
శ్రావణం : ఉ॥ 9-44
వర్జ్యం : మ॥ 1-45 నుంచి 3-21వరకు

1963 జూన్ 13 గురువారం
శ్రీశోభకృతునామసంవత్సర
జ్యేష్ఠ బహుళ షష్ఠి
షష్ఠి : సా॥ 4-29
ధనిష్ఠ : ఉ॥ 9-51
వర్జ్యం: సా॥ 4-56 నుంచి 6-30వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మాస్కోలో చర్చలు

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై త్వరలో మాస్కోలో అమెరికా రష్యా, బ్రిటన్‌ల మధ్య చర్చలు జరుగనున్నాయి. ఈ చర్చలు జరపడానికి కెనెడీ, క్రుశ్చేవ్, మాక్మిలన్‌లు ఏకగ్రీవంగా నిశ్చయించారు. వీరు ముగ్గురు స్వయంగా సమావేశం కాకపోవచ్చు; కాని, వారికి పూర్తి విశ్వాసమున్న ప్రతినిధుల ద్వారా ఈ చర్చలు కొనసాగిస్తారు కనుక, దాదాపు శిఖరాగ్ర సమావేశంవల్ల ఒనగూడగల ప్రయోజనాలే ఈ చర్చలవల్ల కూడా సిద్ధిస్తాయని విశ్వసించవచ్చు.

ఈ విషయాన్ని వెల్లడిస్తూ నిన్న ప్రెసిడెంట్ కెనెడీ చేసిన ప్రకటన ఎంతో ఆశాజనకమైంది. అంతే కాదు; ప్రపంచ శాంతిపట్ల, ప్రపంచ ప్రజల సంక్షేమంపట్ల ఆయన అవేదనను, ఆందోళనను అది ప్రతిధ్వనిస్తున్నది. వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలను ఇతర రాజ్యాలు సాగించనంత కాలం తాము కూడా సాగించబోమని, తమకై తాము వాటిని పునః ప్రారంభించబోమని ఆయన చేసిన వాగ్దానమే ఇందుకు తార్కాణం.

సుమారు ఆరేళ్ళుగా అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందానికి రావాలని మూడు అగ్రరాజ్యాలు యత్నిస్తున్నాయి. ఇంతవరకు ఈ ప్రయత్నాలు ఫలించలేదు. ఒక రొక అభ్యంతరం తెలిపితే మరొకరు మరొక అభ్యంతరం తెలపడం, ఒక రొక షరతు పెడితే మరొకరు మరొక షరతు విధించడం—ఈ విధంగా ఈ సమస్య ఎప్పటికప్పుడు పరిష్కారోన్ముఖమవుతున్నట్టే కనిపించి తిరిగి ప్రతిష్టంభనలో పడుతున్నది.

ప్రస్తుతం ప్రతిష్టంభనకు కారణం అతి స్వల్పమైంది; అణ్వస్త్ర పరీక్షల కొనసాగింపువల్ల మానవాళికి జరుగుతున్న హానితో, గ్లానితో పోల్చితే అది కేవలం పరిగణనకు కూడా పనికిరానంత అప్రధానమైంది. నిషేధంపై ఒప్పందం కుదిరితే ఆ ఒప్పందం సరిగా అమలు జరుగుతున్నదా లేదా అనే విషయాన్ని ఏడాది కెన్నిసార్లు తనిఖీ చేయాలి? ఏ పద్ధతిలో చేయాలి? దీనిపైనే అమెరికా, రష్యాలకు అభిప్రాయ భేదాలు కలిగాయి.

ఒకప్పుడు కనీసం ఇరువైపార్లయినా తనిఖీజరగాలని అమెరికా, అసలు తనిఖీలే పనికి రావని సోవియెట్ యూనియన్ పట్టుదల వహించిన మాట నిజమే. కాని, అణ్వస్త్ర పరీక్షల పట్ల ఏర్పడిన విశ్వజనీనమైన ప్రాతికూల్యానికి తలవొగ్గి ఉభయ దేశాలు తమ పట్టుదలను సడలించుకొన్నాయి. ఏడాదికి కనీసం ఏనుసార్లు తనిఖీ జరగితే అలాగే అని అమెరికా ప్రతిపాదించగా, మూడు సార్లవరకు తనిఖీ అంగీకరించగలనని రష్యా సూచించింది. ఇతరుకు మించి రాజీపడడానికి ఉభయదేశాలు నిరాకరించడంతో క్రిందటిసారి చర్చలు ప్రతిష్టంభనలో పడ్డాయి.

అయితే, ఇంత స్వల్ప భేదాన్ని పురస్కరించుకొని అణ్వస్త్ర పరీక్షలను సాగించడం, వాతావరణాన్ని అణుధూళితో కలుషితం చేయడం ధర్మమా? ఒప్పందం కుదుర్చుకొనాలన్న అభిలాష ఉభయులకు వున్న పక్షంలో ఈ స్వల్ప భేదాన్ని అధిగమించడం కష్టం కాబోదు. బహుశా ఈ సమస్య నిజంత వరకు ప్రచ్ఛన్న యుద్ధంలోని ఇతర సమస్యలతో ముడిపెట్టడంవల్లనే అట్టి ఒప్పందం కుదరడంలేదు. నిజానికిది ప్రచ్ఛన్న యుద్ధ సమస్యలకు అతీతమైనది. దాన్ని ముడిపెట్టవలసింది జర్మనీ సమస్యతోనో, క్యూబా సమస్యతోనో కాదు; భావి మానవుల ఆయురారోగ్యాలతోనే; మానవజాతి భవితవ్యంతోనే. "ప్రచ్ఛన్న యుద్ధంపట్ల మన దృక్పథాన్ని పునః పరిశీలించుకొనా"లని ప్రెసిడెంట్ కెనెడీ నిన్నటి ప్రకటనలో పేర్కొనడం ఈ కారణంగానే ఎంతో హర్షించదగింది.

ఇప్పటివరకు ఈ సమస్యపై జరిగిన చర్చలలో అధికభాగం బహిరంగంగానే జరుగుతూ వచ్చాయి. బహిరంగ చర్చలలో పరిష్కార మార్గాల అన్వేషణపై కంటె వాదంలో గెలుపుపై, పరస్పర నిందారోపణలపై ఎక్కువ శ్రద్ధ చూపించడం సహజం. అందుచేత కనీసం మాస్కో చర్చలైనా రహస్యంగా జరగడం అవసరం.

ఈ రోగా తమకు తామై అణ్వస్త్ర పరీక్షలను పునః ప్రారంభించబోమని ప్రెసిడెంట్ కెనెడీ చేసిన వాగ్దానాన్ని బ్రిటన్, రష్యాలు కూడా అనుసరించడం, ముఖ్యంగా హైడ్రోజన్ బాంబును పరీక్షార్థం ప్రేల్చి గలనని బెదరిస్తున్న ఫ్రాన్సును అమెరికా నివారించడం అవసరం. అప్పుడే మాస్కో చర్చలు జయప్రదంగా జరగడానికి తగు వాతావరణం ఏర్పడుతుంది.

శ్రీ అల్లూరి హైదరాబాద్ పయనం

రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చించడానికి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, జూన్ 11— స్వగ్రామమైన తిమ్మాపురంలో రెండు నెలలపాటు విశ్రాంతి తీసికొన్న అనంతరం, ఆంధ్ర భారత కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, నేడు సకుటుంబంగా బయలుదేరి హైదరాబాద్ వెళ్ళారు. ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య వద్దనుంచి వర్తమానం అందినట్టు తెలుస్తున్నది. అయితే, ఆ వర్తమానంలోని సంగతులు వెల్లడికాలేదు.

శ్రీ అల్లూరి 12, 13 తేదీలలో రాజధాని వుండి శ్రీనంజీవయ్యతో రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై చర్చిస్తారు. శ్రీ అల్లూరి హైదరాబాద్‌లో వుండడానికి నిర్ణయించుకొన్నట్టు తెలుస్తున్నది. శ్రీ సత్యనారాయణరాజు 14 వ తేదీన హైదరాబాద్ నుంచి మంతెనవారిపాలెం వెడతారు.

హైదరాబాద్, జూన్ 11— ఉస్మానియా యూనివర్శిటీ సైన్స్ కళాశాలలో బోటిపిలర్శర్ శ్రీ పి. రామయ్యకు ఉస్మానియా యూనివర్శిటీవారు డి. హెచ్. డి. డిగ్రీ ప్రదానం చేశారు.

సాంఘిక సంస్కరణల అవశ్యకత

ఊటుకూరులో పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి వివరణ

నెల్లూరు, జూన్ 11— ప్రస్తుత సాంఘిక వ్యవస్థలో మార్పులను తీసుకురావడంలోను ఆర్థిక సమానత్వాన్ని స్థాపించడంలోను విఫలమైన పక్షంలో అరాజకం ఏర్పడగలదని రాష్ట్ర పీటిపారుదలశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇటీవల ఊటుకూరు పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ హెచ్చరించారు.

ఊటుకూరు పంచాయతీ భవన నిర్మాణానికి పదకొండు వేల రూపాయలు వ్యయమయినది.

ఆర్థిక సమానత్వం స్థాపించాలనే లక్ష్యంతోనే వివిధ సాంఘిక సంస్కరణలు తీసుకురావడం జరిగినదని, సోషలిస్టు తరహా సమాజం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కృషిచేస్తున్నామని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ఊటుకూరులో మాధ్యమిక పాఠశాల భవన నిర్మాణానికి ఉదారంగా సహాయం చేయాలని జిల్లా పరిషత్తు అధ్యక్షులు చేసిన అభ్యర్థనను ఆయన ప్రస్తావించి గ్రామంలోని ధనిక రైతులు ముందుకువచ్చి ఈ విషయంలో జిల్లా పరిషత్తుతో సహకరించాలని సూచించారు.

రైతులు ఆధునిక యంత్ర పరికరాలను వినియోగించుకోవాలని, పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రావాలని ఆయన అభ్యర్థించారు. అందమైన భవనం పంచాయతీ కార్యాలయంగా నిర్మించినందుకు ఆయన పంచాయతీ అధ్యక్షులని, సభ్యులను అభినందించారు.

మంత్రి స్వాగతం చెబుతూ, కోవూరు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి కొడవలేరు పిర్కా తీర గ్రామాలను రెండవ పంట పథకంలో చేర్చాలని అభ్యర్థించారు.

ఊటుకూరు గ్రామంలో మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తూ, నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎన్. కందరాశేఖరరెడ్డి, మంచినీటి సరఫరా పథకం సత్వర నిర్మాణానికి గ్రామస్థులు "శ్రమదానం" చేయాలని అభ్యర్థించారు.

యల్లాయపాలెం గ్రామస్థులవలె ఊటుకూరు గ్రామస్థులు కూడా స్థానిక మాధ్యమిక పాఠశాల భవన నిర్మాణానికి ఉదారంగా విరాళాలు యివ్వాలని ఆయన అభ్యర్థించారు.

గ్రామంలో రహదారుల నిర్మాణానికి జిల్లా పరిషత్తు నిధులమంచి మొత్తం వ్యయంలో సగం గ్రాంటుగా యివ్వగలమని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి శ్రీ రామిరెడ్డి కృష్ణారెడ్డి చేస్తున్న నిస్వార్థ సేవను ఆయన అభినందించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రానికి కోవూరు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ రామిరెడ్డి కృష్ణారెడ్డి వందన సమర్పణ చేశారు

హంద్రీ నదిపై కాలి వంతెన

నిర్మించాలని మునిసిపాలిటీకి కౌన్సిలర్ విజ్ఞప్తి

కర్నూలు, జూన్ 11— కర్నూలు పట్టణంలోని కొండారెడ్డి బురుజు దగ్గర బహిరంగ సభను ఏర్పాటు చేసుకొనేందుకు వీలుగా వేదికపైన కప్పువేయాలని, ప్రహరీగోడ కట్టాలని, కర్నూలు పట్టణం మంచి జొహరాపురంకు వెళ్ళేందుకు హంద్రీనదిపై కాలిపే (కాలిబాట వంతెనను) నిర్మించాలని కోరుతూ స్థానిక మునిసిపల్ కౌన్సిలరు శ్రీ జె. లక్ష్మణసింగ్ రాకూర్ పురపాలక సంఘం అధ్యక్షులకి ఒక మెమొరాండం సమర్పించారు.

అధ్యక్షులు శ్రీ రామయ్య ఈ విషయాలను మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రత్యేకపెట్టి తగు సహాయం చేయగలమని అన్నారు.

ఆదిలాబాద్ చెరువుకు మరమ్మత్తు

మంచినీటి సరఫరా పునరుద్ధరణ

హైదరాబాద్, జూన్ 11 — ఆదిలాబాదుకు మైలదూరంలోవున్న "మావల" చెరువు మరమత్తు పనులు రెండు రోజుల క్రితం పూర్తి అయినవి. కడిచిన సెప్టెంబర్ నెలలో అధిక వర్షాలమూలంగా ఈ చెరువు దెబ్బతిన్నది.

చెరువు మరమ్మత్తుకు 1 75 000 రూపాయలు వ్యయమయినది. చెరువు దెబ్బతిన్న కారణంగా ఆదిలాబాద్ పట్టణానికి మంచినీటి సరఫరా చేయడానికి ధన్నపూర నది నమీపంలో రెండు బావులను నిర్మించారు ఈ బావులనుంచి రోజుకు లక్ష గ్యాలనల నీరు సరఫరా చేశారు. ఈ చెరువుకు ఆధారంగా ఇకనుంచి రోజుకు పది లక్షల గ్యాలనుల నీరు సరఫరా చేయడం జరుగుతుంది.

ఆయుర్వేదంలో మరింత విస్తృతంగా పరిశోధనలు జరిపే నిమిత్తం ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని కేరళ ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫారసు చేసినట్టు తిరువనంతపురం వార్త.

దేశంలో విద్యా సౌకర్యాలు

హెచ్చుగా కల్పించాలని ఉప రాష్ట్రపతి విజ్ఞప్తి

సిమ్లా, జూన్ 11— ఇండియా, ప్రపంచంలోని ఇతర దేశాలతోపాటు పురోగతి చెందడానికి వీలుగా ప్రస్తుత తరంవారికి సరియైన విద్యా సౌకర్యాలను కల్పించాలని ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ నిన్న చెప్పారు.

ఇక్కడకు 30 మైళ్ళ దూరంలో వున్న సోలాన్ పట్టణంలో మునిసిపల్ కమిటీవారు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఉప రాష్ట్రపతి ప్రసంగిస్తూ, విద్యాభివృద్ధి ఒక్క విద్యామంత్రికి సంబంధించిన విషయమే కాదని, సమర్థులైన ఉపాధ్యాయులుగల పాఠశాలలను ఏర్పాటు చేయడం అవసరమని అన్నారు.

ప్రజలలో సంకుచిత మనస్తత్వం పనికిరాదని, ఉదాత్త వైఖరిని అవలంబించడం వారు నేర్చుకొనాలని ఆయన చెప్పారు.



సైనిక విద్యాసంస్థలో హవల్దారు ఇన్‌స్ట్రక్టర్లుగా చేరిన పట్టభద్రులు ఇటీవల పచ్‌మరిలో విన్యాసం జరిపినప్పటి ఫొటో

ప్రపంచ రాజకీయాలు

చైనాతో పోరాటం-మన ప్రస్తుత కర్తవ్యం

వ్యాసకర్త
ఇగ్నుల్ సింగ్

చైనావల్ల మన విధానం ఏమిటో ఇప్పటి పరిస్థితులలో బయటవారు నిర్ణయించడం సులభం కాదు.

నిజానికి అధ్యక్షత భావిలో చైనా-భారత సంబంధాలు ఎలా పరిణమించగలవో వూహించడం మనకే కష్టమైనపని.

చైనావల్ల గతంలో మనం గుడ్డి నమ్మకంతో వ్యవహరించి దానిని పూర్తిగా విశ్వసించామని, ఇదే మనకు ముప్పు తెచ్చినదని కొందరు విదేశ విమర్శకులు చేసే వ్యాఖ్య నిజమే అయితే యిప్పుడు చైనావారు ఏమి చేసినా, ఏమి చెప్పినా మనం ఎంతమాత్రం విశ్వసించడం లేదన్నది కూడా వాస్తవమే.

చైనావల్ల జరిగిన నమ్మకద్రోహం కారణంగా ఈ విధానాన్ని మనం అవలంబించడం సమర్థనీయమే అయినా మన విధానాలకు మాత్రం అది ప్రాతిపదిక కారాదు.

ఇలా పేర్కొనడాన్నిబట్టి చైనా దురాక్రమణ సమస్యా పరిష్కారానికి తగిన మార్గాన్ని అన్వేషించడంలోగల చిక్కులు స్వల్పమైనవిగా తోచి పుచ్చుతున్నట్టు భావించరాదు.

చైనా దర్యవల్ల ఆ దేశం విషయంలో మొదటినుంచి మనకుగల అభిప్రాయాలు, అంచనాలు తల్లకిందులైనవి.

వాస్తవానికి ఇండియా విషయంలో చైనా ఉద్దేశాలు, లక్ష్యాలు ఏమిటో దాని మిత్రులే చెప్పలేని స్థితిలో వున్నారు.

పోతే యిప్పుడు మనం మొత్తం పరిస్థితి నంతను సమగ్రంగా పరిశీలించి ఈ సమస్యా పరిష్కారానికి అవసరమైన విధానాన్ని కనిపెట్టాలి. ఇంతవరకు అలాంటి పరిశీలన జరిగిందా? అంటే ఈ వ్యవహారాలను నిర్వహించేవారే అందుకు సమాధానం చెప్పాలి.

కాని సైనికం నుంచి కింది వరకు అధికార ప్రకటనలను నిత్యం చదివేవారి కెవరికైనా ఈ విషయం గందరగోళంగా కనిపించక తప్పదు.

ఉదాహరణ చెప్పాలంటే ఒకనాడు చైనాతో పెక్కుసంవత్సరాలపాటు పోరాటానికి మనం సిద్ధంగా వుండాలని చెప్పడం జరుగుతుంది. మరొకరోజున మన భూభాగంపై చైనా తిరిగి దాడిజరిపే అవకాశం లేదని, ఏది ఎలావున్న తుట్టతుదకు ఈ సమస్య బహుప్రయోగంద్వారాగాక సంప్రతింపులద్వారా మాత్రమే పరిష్కారం కావలసి వుందని చెప్పడం జరుగుతున్నది.

ఒక్కొక్కప్పుడు చర్చలు ప్రారంభమైతే ఆ చర్చలలో పెకింగ్ తను ఆక్రమించుకొన్న భారత భూభాగంలో మరికొంత ప్రాంతాన్ని విడిచిపెట్టనప్పటికీ అభిప్రాయం అలీన రాజ్యాలద్వారా వ్యక్తమవుతున్నట్టు మనకు తెలియడం జరుగుతున్నది. మరొకసారి చైనావారు పెద్దఎత్తున సేనలను సమీకరిస్తున్నారన్న వార్తలు వస్తున్నవి.

ఇలాంటి పరస్పర విరుద్ధమైన ప్రకటనలను ప్రజలు ఎలా అర్థం చేసుకొనాలో వూహించడం కష్టం.

కాని ఇదంతా చైనాసవాలును ఎదుర్కొనడానికి తగినట్టు తీవ్రాలోచన, దృఢనిశ్చయం కలిగించడానికి తోడ్పడే కావు

పోతే చైనావారికి మన భూభాగంపై మరొకసారి దాడిజరిపే ఉద్దేశం ఉన్నదా అన్నది, ఇందుకు మనం ఒకటి రెండు తరాలవరకు సన్నద్ధంగా వుండాలా అన్నది చర్చనీయాంశం.

చైనావే మరొక దాడి సంభవమేనని మన నాయకత్వం భావిస్తూవుంటే మన రాజకీయ, ఆర్థిక విధానాలను అందుకు అనుగుణంగా నిర్ణయించుకొనవలసి వున్నది

ప్రస్తుతం మనం అవలంబిస్తున్న విధానాలు ఇందుకు అనుగుణంగా వున్న వన్న భావం లభ్యమవుతోంది కనిపించదు.

సైనికంగా దేశం పటిష్ఠంకావాలని ప్రజలు ఘోషిస్తున్నారు. భారత భూభాగంలో ప్రతి అంగుళం నుంచి చైనీయులను తరిమివేయాలని వారు ఉద్బోధిస్తున్నారు. పెకింగ్‌తో రాజీపడడానికి వారు తమ వైముఖ్యాన్ని చూపుతున్నారు.

ఇదంతా బాగానేవుంది. కాని వారి ఇతర కర్తవ్యాలు కూడా ఈ మాటలకు అనుగుణంగా వుంటే వాటికి మరింత విలువ ఏర్పడుతుంది.

ఉదాహరణకు 22 క్యారట్ల బంగారాన్ని జీవితావసర వస్తువుగా భావించడం వారు మానుకోవాలి.

వాస్తవానికి పెట్టుబడిదారీ దేశాలు నయితం క్లిష్టపరిస్థితులలో తమకు తాముగా ఎన్నో నిర్బంధాలను విధించుకొనడం త్యాగాలకు సిద్ధపడడం జరిగింది. ద్వితీయ ప్రపంచ యుద్ధ సమయంలో ఇంగ్లాండులో వివరించిన ప్రతివాటికీ యీ విషయం తెలుసు.

అందువల్ల చైనా చురుకుగా సరిహద్దులలో సైనికతర్యలు సాగించక పోయినా దానితో మనం బాలాకాలం సంఘర్షణకు సిద్ధంకావాలన్న అనుమానం తోచినప్పుడు మన ఆర్థిక వ్యవస్థలో చాలా తీవ్రమైన మార్పులు తీసుకురావడం, పొదుపును పాటించడం అత్యవసరం

అలాగే మన జీవన విధానంలోను, పరిపాలనా పద్ధతులలోను కూడా అవసరమైన మార్పులు చేయకతప్పదు.

చైనాను మనం సమర్థంగా ఎదుర్కొనడానికి సైన్యంలో మరి ఆరు డివిజన్‌లను ఏర్పాటు చేయడం, వాటికి కావలసిన ఆయుధాలను లభించినంతవరకు కొనుగోలు చేయడానికి విదేశాలకు ప్రతినిధులను పంపడం మాత్రమే సరిపోతుందని విశ్వసించడం పొరపాటు.

ఇది యిలావుండగా ఈ సమస్యకు రాజకీయ పరిష్కార మార్గం కనుగొనాలన్నదే మన అభిమతమైతే అందుకు తగిన పద్ధతులు అభిప్రాయాన్ని మార్చడానికి తీవ్ర కృషి సాగించడం అవసరం

ఇందుకు జరగవలసిన మొట్టమొదటి పని ఈ చైనా-భారత సంఘర్షణను పెద్ద ఎత్తున చైనా దాడి జరపడానికి ముందున్న సరిహద్దు వివాదం స్థాయికి తీసుకురావడం.

చైనాకు మనకు మధ్య ప్రధాన సిద్ధాంతాలలోను, లక్ష్యాలలోను విభేదాలుండవచ్చు కాని ఆ విషయాన్ని దీనితో ముడిపెట్టరాదు. సిద్ధాంతతీర్మాలగల ఆ విభేదాలు సైనికంగా గాక యితరత్రా జరుగుతుండవలసినవన్న భావాన్ని మేల్కొలపవలె

ఒకవైపున సైనికంగా మనం పటిష్ఠమవుతూనే వేరొకవైపున చైనా కొలంబో ప్రతిపాదనను పూర్తిగా ఆమోదిస్తే దాతో చర్చలు జరపాలని కోరడం భావిస్తున్నారు ప్రభుత్వం కూడా ఈ భావంతోనే వున్నట్టు కనిపిస్తున్నది.

ఇది తప్పకుండా పరిశీలించదగిన ప్రతిపాదనే అనడానికి సందేహంలేదు. ఇలా చేయడ వల్ల మనకు మరింత భద్రత ఏర్పడగలదని. అలీన రాజ్యాలకు కూడా యిది న్యాయసమ్మతంగా కనిపిస్తుందని ఈవాదాన్ని సమర్థించేవారు అభిప్రాయపడుతున్నారు.

అయితే స్వల్పకాలిక దృష్టితో తప్పిస్తే దీర్ఘకాలిక దృష్టితో చూస్తే యిదెంతవరకు కట్టుబాటుమైన విధానమన్న అంశం ఆలోచనవలసివున్నది. ఇది చాలా ప్రశ్నలను కూడా లేవదీస్తుంది.

ఉదాహరణకు మనం తగినంతగా రక్షణ స్థానమును పెంపొందించుకొనడమంటే అర్థమేమిటి?

మన సైన్యాలు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించడానికి తగినశక్తి కలిగి వుంటే అట్టి పాటు పటిష్ఠం చేయాలన్నదే దీని అర్థమైతే ఆ కర్తవ్యం ఏమిటో స్పష్టపరచడం జరగడంలేదు.

పోతే చైనాతో సరిసాటిగల విధంగా మన సైన్యాలను పటిష్ఠం చేయాలన్నదే దీని అర్థమైతే అర్థశతాబ్దిలో యిది అతరణ సాధ్యమైనపనిగా కనిపించడంలేదు.

దీనికి కారణం చైనా సైనిక శక్తి దాని మిలటరీ బడ్జెటుపైగాని. దాని మిత్ర దేశాలనుంచి అది పొందే సహాయంపైగాని ఆధారపడిలేదు. అందుకు కారణాలు, ఆ పరిస్థితులు భిన్నమైనవి.

మనంకూడా చైనాతో సమానంగా సైనిక స్థోమతను పెంపొందించుకోవాలంటే అలాంటి పరిస్థితులను సృష్టించుకొనాలి. కాని అందుకు వయత్నిస్తే దేశంలో గందరగోళం ఏర్పడుతుందనడం అతిశయోక్తికాదు.

లోగడ మనకు కలిగిన అనుభవాన్నిబట్టి చైనా తిరిగి మనపై దాడిచేసే అవకాశం లేకపోలేదన్నభావం మనలో ఏర్పడడం సహజమే అయినా తర్కద్వారా ఈ సమస్యా పరిష్కారవకాశాన్ని కాదనడం సమంజసం కాదు

కర్తవ్యం ప్రారంభం కావడానికి ముందు అందుకు తగిన వాతావరణం ఏర్పడాలన్నది తప్పకుండా పాటించబడవలసిన షరతు

కాని ఒక విషయం. మోసం చేసేవారు కర్తవ్యకు ముందు యిచ్చిన హామీలను ఎంతవరకు పాటిస్తారన్నది ఆలోచించవలసిన విషయం

ఉదాహరణకు తాము కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించినట్టు చైనావారు యిప్పుడు హామీ యిచ్చినా, కర్తవ్య సమయంలో ఆ ప్రతిపాదనలకు వారు తమ స్వంత వ్యాఖ్యానాలను, అర్థాలను చెప్పి వాటిని చెల్లించుకొనడానికి యత్నించబోరన్న నమ్మకంలేదు.

పోతే కర్తవ్యద్వారా ఈ సమస్యా పరిష్కారం తమ ఉభయదేశాల శ్రేయస్సుకు అనుగుణంగా వుండగలదని ఉభయపక్షాలు చిత్తశుద్ధితో విశ్వసించినప్పుడే సంప్రతింపులు సఫలతాన్ని యివ్వగలవు.

అందువల్ల యిప్పుడు ఇండియా, చైనాలు రెండూ కూడా తమకు కర్తవ్య ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకొనడం శ్రేయస్కరమా లేక ఏరవధికంగా ఈ సంఘర్షణను పొడిగించుకొనడం ప్రయోజనకరమా అన్న విషయాన్ని తమకు తాముగా ఆలోచించుకొనాలి.

కాగా వెంటనే చైనాతో కర్తవ్యం జరపడానికి భారత ప్రజాభిప్రాయం అంగీకరించబోదని కొందరు చెబుతున్నారు. నిజమే. చైనా దురాక్రమణ భారత ప్రజాభిప్రాయాన్ని అతగా కలవరపరచింది.

అయితే యిప్పుడు ఆ అభిప్రాయాన్ని మామూలు స్థాయికి తేవలసిన సమయం ఆసన్నమైంది.

ఇలా చర్చలకు అనుగుణంగా భారత ప్రజాభిప్రాయాన్ని మార్చే భారాన్ని దేశ నాయకులే వహించాలి.

పాకిస్తాన్‌కు విదేశ సహాయం

ఏటేటా పెరుగుతున్నదని శ్రీ షోయబ్ ఒప్పుకోలు

రావల్పిండి, జూన్ 11 — విదేశాలు మంజూరు చేసే అప్పులపై తమ దేశం ఆధారపడడం నానాటికీ పెరుగుతున్నదన్న విషయాన్ని పాకిస్తాన్ ఆర్థిక మంత్రి శ్రీ మహమ్మద్ షోయబ్ నిన్న పత్రికా గోష్ఠిలో ఒప్పుకున్నారు.

శ్రీ షోయబ్ కిందటి శనివారంనాడు తన బడ్జెట్టు ప్రసంగంలో విదేశ సహాయం అవసరాన్ని క్రమంగా తగ్గించుకోవడం ప్రభుత్వోద్దేశమన్నారు.

1963-64 వ సంవత్సరానికి విదేశాల నుంచి లభించగల సహాయం మొత్తం లోగడ సహాయంగా అందిన మొత్తాల్లన్నిటికంటె పెద్దదిగా వుంటుందా అని, అంటే నూటికి 48 పైచిలుకు వరకు వుంటుందా అని ప్రశ్నించగా. అది అతకంటె ఎక్కువగానే వుండవచ్చునని శ్రీ షోయబ్ బదులు చెప్పారు.

రెన్యూతో పెట్టుబడి కలుపుకుని మొత్తం ఆదాయం 681 కోట్లు వుండగలదని అంచనా వేయగా, దానిలో విదేశ సహాయం మొత్తం 281 కోట్ల వరకు వుంటుందని - అంటే నూటికి 48 పైచిలుకు వరకు విదేశ సహాయం లభిస్తుందని లెక్కవేయబడిందని బడ్జెట్టు అంచనాలు తెల్పుతున్నవి.

అయితే. ఈ మొత్తంలో సైనిక సహాయ ఒప్పందాల పరంగా అమెరికా నుంచి సాలీనా పాకిస్తాన్‌కు లభిస్తున్న సైనిక సామగ్రి విలువ మొత్తాన్ని చేర్చలేదు.

ఈ సామగ్రి విలువ మొత్తం పాకిస్తాన్ తన రాజధాని నుంచి రక్షణపై ఖర్చు చేసే మొత్తంతో సమానంగా వుంటుంది. ఈ మొత్తాన్ని కూడా చేర్చుకొన్న పక్షంలో పాకిస్తాన్‌కు లభిస్తున్న విదేశ సహాయం మొత్తం ఖర్చులో నూటికి 48 పైచిలుకు వరకు వుంటుంది.

అమెరికానుంచి లభించే నిధులను రక్షణపై ఖర్చుపెట్టరాదని వర్తుత్వం నిర్బంధించలేదు. తమ రక్షణ ఆదాయ వ్యయాలను ఇతరులు తనిఖీ చేసే అవకాశం లేకుండా చేయుటమే అందుకు కారణమని అర్థమైతే ఆ కర్తవ్యం ఏమిటో స్పష్టపరచడం జరగడంలేదు.

సైగాన్‌లో బౌద్ధ సన్యాసి ఆత్మహత్య

ప్రభుత్వం మత వివక్షవిధానాలు అనుసరిస్తున్నందుకు నిరసనగా

సైగాన్, జూన్ 11—దక్షిణ వియత్నాం ప్రభుత్వం మత వివక్ష విధానాలు అవలంబిస్తున్నందుకు నిరసనగా కొన్నివందలమంది బౌద్ధ భిక్షువుల సమక్షంలో నేడొక బౌద్ధ సన్యాసి తన శరీరంపై పెట్రోలు పోసుకొని కాల్చుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

కంబోడియా దౌత్య కార్యాలయముందు అధికారుల సమక్షంలో ఈ ఆత్మహత్య జరిగింది.

ఆ మృత దేహాన్ని అంత్యక్రియల నిమిత్తం బౌద్ధ భిక్షువులు ఊరేగింపుతో బౌద్ధాలయం వద్దకు తీసుకొని వెళ్లారు.

ప్రెసిడెంట్ దియాంకోవ తమ అయిదు కోర్కెల కోసం ఈ బౌద్ధ సన్యాసి కాల్చుకొని మరణించాడని పేర్కొంటూ బౌద్ధ భిక్షువులు ఒక బ్యానర్ ప్రదర్శించారు.

ఈ ప్రాంతంలోని వీధులలో పెద్ద ఎత్తున సైనిక బందోబస్తు చేశారు ఈ సందర్భంలో కొన్ని అల్లర్లు జరిగినట్టు బౌద్ధ మతాధికారులు చెప్పినప్పటికీ ఎట్టి సంఘటనలు జరగలేదని ప్రభుత్వాధికారులు ప్రకటించారు.

ఉప్పు పరిశోధన కేంద్రం

రాజస్థాన్‌లో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 11— ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిధి పథకం క్రింద రాజస్థాన్‌లోని మల్పురాలో ఉప్పు పరిశోధనా కేంద్రాన్ని స్థాపించనున్నారు.

గొర్రెల పెంపకం ఉన్ని నేత, దానికి సంబంధించిన వివిధ విషయాలపై ఇందులో పరిశోధన జరుగుతుంది

ఉప్పు, మధ్య తరగతి ఉన్ని పరిశ్రమలకు ఈ సంస్థ సాంకేతిక భోగట్టాను కూడా అందజేస్తుంది.

జనవాక్కులు

సిమ్మెంటు పర్మిట్లు: ప్రజల అగచాట్లు

సిమ్మెంటు పర్మిట్లు ఇవ్వడానికి దైరక్టరు ఆఫ్ కంట్రోలు సిమ్మెంటినను పటుళ్ళ నియమించింది. సిమ్మెంటు లేదే గృహ నిర్మాణం సాగదు. సిమ్మెంటు పర్మిట్లకోసం, రాష్ట్రంలో నలమూలలనుంచి హైదరాబాద్ కంట్రోలుకు అర్జీనుక చాలా డబ్బు ఖర్చుపెట్టి వెళ్ళవలసి వస్తోంది. సైయారిటీబట్టి కోటాలు యిస్తామని అధికారులు చెప్పడం మామూలు. కక్కుర్తిగా ఆ సైయారిటీని అమలు చేస్తున్నారా? అంటే అదీ సందేహమే. నుమారు అరు మాసాలనాటి సైయారిటీ అన్న దరఖాస్తులుకూడా అలాగే పడివున్నాయి

వందలకొలది మైళ్ళ దూరం నుంచి స్వయంగా దరఖాస్తుదారులు వెడితే అధికారులు సైంచుని తృప్తికరమయిన సమాధానం చెప్పరు. సైయారిటీ అన్న దానిలో ఎవరు ఎక్కడ ఏ స్థితిలోవున్నది తెలియదు అంతా అధికారుల చిత్తంపై ఆధారపడి వుంటుంది. ఈ సిమ్మెంటు కంట్రోలు అనేక అరాచకాలకు కూడా దారితీసింది.

ప్రజలకు పరిస్థితులు చాల ఆందోళన కల్గిస్తున్నాయి. సమర్థులైన అధికారులను నియమించి. పరిస్థితులను సరిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చింతా సూర్యప్రకాశరావు
రామచంద్రపురం

కొప్పరపు స

"వసుధైక ప్రభుత్వ స్థాపనకై జాతీయవాదాన్ని విడనాడండి"

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రపంచ రాజ్యాలకు భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్బోధ

న్యూయార్క్, జూన్ 11—

వసుధైక ప్రభుత్వస్థాపన భావపరివ్యాప్తికోసం జాతీయవాదాన్ని విడనాడవలసిందిగా రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రపంచ రాజ్యాలన్నింటికి నిన్న విజ్ఞప్తి చేశారు.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

వివిధ దీక్షాలు తమ సర్వసత్తాక ప్రతిపత్తిని కొంత వరకు త్యజించి, వివాదాలను తర్కలద్వారా పరిష్కరించుకొనడానికి సిద్ధం కావిదే ఏమి మాట్లాడినా ప్రయోజనం లేదని రాష్ట్రపతి ఎత్తిచూపారు.

మానవకళ్లకొండు రాజ్యాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగింతగానే ప్రతినిధులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

బలప్రయోగ విధానానికి వ్యక్తి చెప్పవలసిందిగా ఆయన ప్రపంచ రాజ్యాలకు విజ్ఞప్తి చేశారు.

"మనం ఒక నవ ప్రపంచంలో నివసిస్తున్నాము మానవ మానవజాతి ఆవిర్భవించాలి మనం మారకపోతే, మనకు మనుగడే లేదు" అని ఆయన హెచ్చరించారు.

మానవజాతి యావత్తు ఒకే కుటుంబమనే భావనను ఆయన సమర్థించారు. అణ్వస్త్ర పరీక్షలను విడవుచేయలేక పోవడంలో మానవులకి ఏదో దౌర్బల్యం వున్నట్టు గోచరిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రపంచాన్ని యుద్ధ ప్రమాదంనుంచి తప్పించడానికి కొన్ని త్యాగాలు తీసుకొనాలని ఆయన సమితిని అర్థించారు.

దాదాపు పన్నెండు నిమిషాలసేపు ఆయన ఆంగ్లంలో ప్రసంగించారు. ఆయన ప్రసంగం వినడానికి ఈ సమావేశం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు పర్ సహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ ప్రస్తుతం న్యూయార్క్‌లో లేనందున, ఆయన స్థానములో ఒక ఉపాధ్యక్షుడు అధ్యక్షత వహించారు

ఈ సమావేశానికి పోర్చుగల్ ప్రతినిధి హాజరుకాలేదు.

సమితి లక్ష్యాలకు విలువ వుండాలంటే, దానిలో ప్రపంచంలోని రాజ్యాలన్ని సభ్యత్వం వహించాలని ఆయన అన్నారు.

సమితిని స్థాపించిన రాజ్యాలలో ఇండియా ఒకటని సమితి కృషికి అది శాయశక్తులు తోడ్పడుతున్నదని, కాంగో, గాజాలకు అత్యవసర సైనికులను పంపినదని, కొరియా కమిషన్‌కు అధ్యక్షత వహించిందని ఆయన తెలిపారు.

సమితిలో ఇండియాకు పరిపూర్ణ విశ్వాసం కలదని, దాని నలుకడికి, అభివృద్ధికి అది తనకు చేతనైనదంతా చేస్తుందని ఆయన స్పష్టంచేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"మనం అశించినంతగా సమితి పని చేయలేదని భావించేవారు చాలా మంది వున్నారు. కాని వివిధ రంగాలలో సమితి సాధించిన విజయాలను వారు గమనించాలి. అది మన అశలను పూర్తిగా నెరవేర్చక పోయినప్పటికి మొత్తంమీద అది చేసిన కృషి సాధారణమైనది కాదు.

"మానవుని విలువలోను, గౌరవంలోను విశ్వాసం గలవారు వాటిని పెంచడానికి కృషి చేయాలి."

సమితికి చెందిన వివిధ సంఘాలు విభిన్నరంగాలలో చేస్తున్న మహత్తర కృషిని ఆయన అభినందించారు.

రాజకీయ విస్తరణ వాంఛ, జాతివివక్ష, ఆర్థిక దోపిడీలు గతంలో యుద్ధాలకు దారితీసినవనీ, వీటిని పూర్తిగా నిర్మూలిస్తేనే శాంతిస్థాపన సుసాధ్యమని ఆయన చెప్పారు.

దీనిలో పేదరాజ్యాల మధ్య తారతమ్యం క్రమంగా పెరుగుతున్నదని, తమ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచగల విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని బడుగుదేశాలు సంతరించుకొనలేక పోతున్నాయని ఆయన చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షలు

ఆయన తన ప్రసంగక్రమంలో ఇంకా ఇలా అన్నారు:

"అయుధోత్పత్తిని మనం ఇలాగే కొనసాగిస్తూపోతే, ప్రపంచం ఎప్పుడో ఒకప్పుడు వినాశం కాకతప్పదు. అణ్వస్త్ర పరీక్షలు మనకేకాక భావితరాల వారికి కూడా తీరని హాని కలిగించగలవు.

"సత్య ప్రభుత్వాలు తాము సమితిలో సభ్యులమని చెప్పుకుంటున్నప్పటికీ, వాటి భక్తి విశ్వాసాలుమాత్రం స్వదేశాలపైనే కలవు. ఇది పోవాలి."

జాతీయ వాదమనేది అన్నిటికంటె ఉత్తమమైన భావన కాదని, ప్రపంచ సమాజమనే భావన ఉదాత్తమైనదని ఆయన వాక్రుచ్చారు. నవ ప్రపంచంలో నివసిస్తూ పాత భావాలను పట్టుకు ప్రాకులాడడం తగదని ఆయన చెప్పారు. ఈ నవ ప్రపంచానికి తగిన నూతన మానవుడు అవసరమని ఆయన అన్నారు మనస్సులను, హృదయాలను మార్చుకోనిదే మనుగడే దుర్లభం కాగలదని ఆయన చెప్పారు.

వసుధైక ప్రభుత్వ స్థాపన జరగాలంటే ప్రతిదేశం ఆ భావనను ఆకళింపు పెట్టాలని రాష్ట్రపతి ఉద్బోధించారు.

థాంట్ కృషికి జోహార్లు

ఎన్నో చిక్కులను, అవరోధాలను ఎదుర్కొంటున్నప్పటికీ, సమితి కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహిస్తున్న ప్రధాన కార్యదర్శి థాంట్‌ను ఆయన అభినందించారు.

శాంతిస్థాపనకు కృషిచేసిన కీర్తిశేషుడు పోప్ జాన్‌కు ఆయన జోహార్లుఅర్పించారు

జనరల్ అసెంబ్లీ హాలులో రాష్ట్రపతి ప్రవేశించినప్పుడు, ఆయన తన ప్రసంగాన్ని ముగించినప్పుడు ప్రతినిధులందరు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

జనరల్ అసెంబ్లీ తాత్కాలికాధ్యక్షుడు డాక్టర్ జర్మన్ బియా (కొలంబియా) రాష్ట్రపతిని అభినందించారు. విజ్ఞాన పూర్వకమైన ఆయన ప్రసంగాన్ని పట్టులందరు తగు విలువ విచ్చి గౌరవింతగలరని తాను ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

విమ్మట జనరల్ అసెంబ్లీ వాయిదా పడింది.

న్యూయార్క్‌లో ఘనస్వాగతం

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు నిన్న న్యూయార్క్‌లో మన స్వాగతం లభించింది. న్యూయార్క్ మహానగర వీధులలో విలబడిన జనసందోహం ఆయన సిటీ హాలుకు వెడుతుండగా, పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

సిటీ హాలులో జరిగిన ఒక సమావేశంలో ఆయన నగరాధికారులను వుద్దేశించి ప్రసంగిస్తూ రాజకీయ సందులు, పైనిక ఒప్పందాలకు మించి, ఉభయదేశాల మధ్య ఉన్న సమానాదర్శాలు రెండు దేశాలను భవిష్యత్తులో మరింత సన్నిహితం చేయగలవని వక్కాణించారు.

నేడు డాక్టర్ రాధాకృష్ణన్ బ్రిటన్ వెడుతున్నారు. ఆయన అక్కడ పది రోజులపాటు పర్యటిస్తున్నారు.

నిన్న డాక్టర్ రాధాకృష్ణన్ సమితి ప్రధాన కార్యాలయంలో కార్యదర్శి ఉథాంట్‌తో కలిసి భోజనం చేశారు.

నిన్న సిటీహాలులో జరిగిన సన్మానంలో ఆయనకు స్వర్ణపతకం బహూకరించబడింది. ఆయన చేసిన అపూర్వమైన సేవలకు ఇది ప్రశంసా సూచకమని పేర్కొనబడింది.

నిన్న సిటీ హాలులో న్యూయార్క్ తాత్కాలిక మేయర్, డాక్టర్ రాధాకృష్ణన్‌కు స్వాగతమిస్తూ ఇండియా పెక్కు సాంఘిక, ఆర్థిక విజయాలను సాధించిందని, కాలికోపం, మానవులమధ్య సద్భావం కోసం అపారంగా కృషి చేసిందని ప్రశంసించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ విద్యావేత్తఅని, తత్వవేత్త అని ఆయన ప్రశంసించారు.

ఇందుకు రాష్ట్రపతి బదులు చెబుతూ, స్వాతంత్ర్యానంతరం ఇండియా అభివృద్ధి సాధించిందని, అయితే తాము దానితో సంతృప్తి పడడంలేదని చెప్పారు.

అపారమైన సంపద ఇండియాకు అక్కరలేదని, సామాన్య ప్రజానీకానికి మరింగా జీవించడానికి అవసరమైన పరిస్థితులను తాము కోరుతున్నామని ఆయన తెలిపారు.

ఇండియా దినోత్సవం

నిన్న న్యూయార్క్ నగరంలో "ఇండియా దినోత్సవం" జరుగుతుందని మేయర్ ప్రత్యేక ప్రకటనద్వారా తెలియజేశారు.

డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం సమితి కార్యదర్శి ఉథాంట్ చేసిన విందుకు బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్, అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్, రష్యా ప్రతినిధి డాక్టర్ నికొలాయ్ పెదరెంకో, సమితి కార్యదర్శి ప్రధాన సలహాదారు శ్రీ సి. వి. నరసింహన్, సమితి సైనిక సలహాదారు బ్రిగేడియర్ ఐ. జి. రిజే మొదలైనవారు హాజరైనారు.

న్యూయార్క్ గవర్నర్ నెల్సన్ రాక్‌ఫెల్లర్ నిన్న డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

ఇండియా కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో భారతీయోద్యోగులు, వారి కుటుంబాలవారు, నగరంలోని భారతీయ పౌరులు డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

వాతావరణం

మద్రాసు, జూన్ 11— గురువారం ఉదయం వరకు వాతావరణ సూచన: ఆంధ్రవదేశ్‌లోని కోస్తా జిల్లాలలోను తెలంగాణ లోను కొద్ది చోట్ల ఒక మోస్తరువర్షం కాని ఉరుములతో కూడిన జల్లులు కాని పడవచ్చు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై కొత్త ప్రతిపాదనలు

జెనీవా సభకు సమర్పణ

జెనీవా, జూన్ 11—అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఇథియోపియా, ఐక్య అరబ్ రిపబ్లిక్, నైజీరియాలు తాము సంయుక్తంగా రూపొందించిన ప్రతిపాదనలు గల మెమొరాండాన్ని 17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశానికి సమర్పించాయి.

అణ్వస్త్ర పరీక్షలపై ప్రత్యక్ష తనిఖీల సంఖ్యను రష్యా సూచించిన విధంగా ఇంచుమించు నిర్ణయించాలని, అయితే నిషేధం ఒప్పందాన్ని సమర్థంగా అమలు జరుపగలమన్న హామీపైననే రష్యా సూచనను అంగీకరించాలని ఈ ప్రతిపాదనలో కోరినట్టు ఐక్య అరబ్ రిపబ్లిక్ వర్గాలద్వారా తెలియవచ్చింది.

అంతర్జాతీయ పరిశీలన సంఘం తన భూ భాగంలో యేటా రెండు నుంచి, మూడు వరకు ప్రత్యక్ష తనిఖీలను జరపడానికి అంగీకరించ గలనని రష్యా లోగడ ప్రకటించింది. అయితే పశ్చిమ రాజ్యాలు మాత్రం ఈ ప్రత్యక్ష తనిఖీ సంఖ్య ఏడు సార్లు జరగాలని పట్టుబడుతున్నవి.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంతో పాటు "వ్యాకేజి పథకాన్ని" రూపొందించాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధివర్గం కోరింది. ఈ పథకంలో క్రింది అంశాలు వుండవలెనని సూచించింది:

1. అణ్వస్త్రాలను వివిధదేశాలకు వ్యాప్తి చేయకుండా నిరోధించడానికి ప్రత్యేక ఒడంబడిక చేసుకొనాలి.

2. ఆకస్మికంగాను, ప్రమాదవశాత్తు యుద్ధాలు సంభవించగల పరిస్థితులను తొలగించాలి;

3. వార్సా సంధిరాజ్యాలు, నాటోకూటం రాజ్యాలమధ్య విద్యుద్ధ ఒడంబడిక జరగాలి.

ప్రెసిడెంట్ సుకర్నో బెల్‌గ్రేడ్ రాక

బెల్‌గ్రేడ్, జూన్ 11— ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో వియన్నానుంచి విమానంలో నిన్న ఇక్కడకు వచ్చారు. ఆయన ఇక్కడ మూడురోజులపాటు వుంటారు.

శ్రీ సుకర్నో ప్రెసిడెంట్ టిటోలు వివిధ రాజకీయ సమస్యలపై చర్చించగలరని భావిస్తున్నారు.

ప్రెసిడెంట్ సుకర్నోకు బెల్‌గ్రేడ్ విమానాశ్రయంవద్ద ప్రెసిడెంట్ టిటో మనస్వాగతమిచ్చారు

భారత, చైనా సరిహద్దు వివాద పరిష్కారంలో అలీనరాజ్యాల పాత్ర మెరిగంగా వున్నదో ఉభయదేశాల నాయకులు చర్చించగలరని యుగోస్లావియా వర్గాలద్వారా తెలుస్తున్నది.

జపాన్‌కు ముడి ఇనుము సప్లయి

బైలాడిలాలో ఏర్పాట్ల పట్ల నిపుణుల సంతృప్తి

జగదల్పూరు, జూన్ 11— బైలాడిలా ముడి ఇనుము గనుల గురించి గనుల, త్రవ్వకానికి సంబంధించిన ఇతర సాంకేతిక సమస్యల గురించి పరిశీలన జరపడానికి ఇక్కడికి వచ్చిన జపనీస్ బృందం వారు తమ కార్యక్రమాన్ని పూర్తి చేసికొన్న తర్వాత జూన్ 9వ తేదీన బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

ఈ బృందం వారు ప్రస్తుతం ఢిల్లీలో వున్న జపనీస్ ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ మొరొబొషిచెకు వివేదికను సమర్పిస్తారు ఈ బృందంవారు ఎనిమిది రోజులపాటు దర్యాప్తు జరిపారు.

జపాన్‌గని పరిశీలక బృందంనాయకుడు శ్రీ సాదాహోసుగమాటా ఢిల్లీవెళ్ళబోయే ముందు పి టి ఐ. విలేకరితో మాట్లాడుతూ, తన దర్యాప్తు వల్ల, జపాన్‌కు ముడిఇనుము సప్లయి చేయడానికి జాతీయ ఖనిజ పరిశ్రమాభివృద్ధి సంస్థవారు చేస్తున్న ఏర్పాట్లు వల్ల సంతృప్తి ప్రకటించారు.

జపాన్ ప్రతినిధివర్గంవారు న్యూఢిల్లీలో భారత ప్రభుత్వాధికారులతో సమగ్రదర్పలు జరిపిన విమ్మట తుది ఒప్పందాన్ని కుదుర్చుకొనగలరని శ్రీ సుగమాటా చెప్పారు.

ఈ బృందంవారు జూన్ 12 వ తేదీన జపాన్ వెడతారు.

కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సి. అచ్యుతమీనన్ జూన్ 10 వ తేదీన ఒక ప్రకటన చేస్తూ కొందరు రాష్ట్ర మంత్రులపై చేసిన అవినీతి అరోపణలు గురించి విచారణ జరిపించాలని కోరినట్లు తిరువేంద్రం వార్త

వాషింగ్టన్‌లో ఇటీవల జరిగిన ప్రపంచ ఆహార మహాసభ ప్రారంభ సమావేశంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తున్న దృశ్యం

బాంబర్ విమానాల నిర్మాణం నిలుపుదలకు రష్యా నిర్ణయం

ప్రస్తుత యుద్ధతంత్రంలో వాటికి స్థానం లేదని కృశ్చెవ్ ప్రకటన

మాస్కో, జూన్ 11—

శ్రీలంక ప్రాంతాలకు పంపవలసిన బాంబర్లు, జలాంతర్గాములు కాకుండా మిగిలిన యుద్ధ నౌకల నిర్మాణాన్ని రష్యా నిలిపివేసిందని, దానికి కారణం ప్రస్తుత యుద్ధ తంత్రంలో అవి నిరుపయోగమని తాము భావించడమేనని ప్రధాని కృశ్చెవ్ తనకు చెప్పినట్టు బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్ నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు.

బ్రిటిష్, పెంచి అణ్వస్త్ర దళాలకు సైనిక ప్రాముఖ్య మేమీలేదని కృశ్చెవ్ చెప్పారట. మానవహాయంతో పనిచేసే బాంబర్ విమానాలు సోవియెట్ యూనియన్‌ను దెబ్బతీయగలవని భావించడం హాస్యాస్పదమని ప్రధాని కృశ్చెవ్ తనతో చెప్పినట్టు విల్సన్ పేర్కొన్నారు.

క్రెమ్లిన్‌లో మూడు గంటలపాటు ప్రధాని కృశ్చెవ్‌తో చర్చలు జరిపిన తర్వాత హెరాల్డ్ విల్సన్ ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

జర్మనీ అణ్వస్త్ర రాజ్యంగా రూపొందినపక్షంలో ప్రాచ్యేతర రాజ్యాల సంబంధాలలో ప్రధానమైన మార్పులు వచ్చే అవకాశం కలదని ప్రధాని కృశ్చెవ్ స్పష్టం చేశారని, ప్రాచ్యేతర రాజ్యాల మధ్య ఉద్రిక్తత పడలే అవకాశాలు కూడా తగ్గగలవని కూడా చెప్పారని ఆయన అన్నారు.

భూగర్భ పరీక్షలతో సహా మొత్తం అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం సమస్య పట్ల ప్రధాని కృశ్చెవ్ ప్రత్యేక శ్రద్ధాసక్తులు వ్యక్తపరిచారని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు చెప్పారు.

పర్యవేక్షణల ప్రాతిపదికపై సమగ్రమైన అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం వెంటనే కుదిరే అవకాశాలు కానానడం లేదని ప్రధాని కృశ్చెవ్‌తో జరిపిన చర్చల వల్ల తాను అభిప్రాయపడుతున్నానని విల్సన్ అన్నారు.

అయితే వాతావరణంలో పరీక్షలు, సముద్రంలో పరీక్షల నిషేధం విషయంలో ఒప్పందం కుదరడానికి అవకాశాలు కలవని ఆయన అన్నారు.

ఈ వారాంతంలో తిరిగి ప్రధాని కృశ్చెవ్‌తో తాను చర్చలు జరపగలనని హెరాల్డ్ విల్సన్ నేడిక్కడ చెప్పారు.

బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకునిగా ఎన్నికైన తర్వాత హెరాల్డ్ విల్సన్ ప్రధాని కృశ్చెవ్‌ను కలుసుకొనడం ఇదే ప్రథమం అయితే అంతకుముందు ఆయన మూడు సార్లు- ఒకసారి మాస్కోలో, రెండుసార్లు లండన్‌లో - ప్రధాని కృశ్చెవ్‌ను కలుసుకొన్నారు

హెరాల్డ్ విల్సన్ ఇటీవలనే ప్రెసిడెంట్ కెనెడి వాషింగ్టన్‌లో కలుసుకొన్నారు. తాను ఇక్కడకు సంప్రతింపులు జరపడానికి రాలేదని విల్సన్ చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని అమోదించక పోవడంలో సోవియెట్ ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనడానికి తాను ఇక్కడకు వచ్చానని హెరాల్డ్ విల్సన్ తెలియజేశారు.

సమితికి సిరియా ఫిర్యాదు

న్యూయార్క్, జూన్ 11—తమ స్థావరాలపై ఇజ్రాయెల్ విమానాలు బాంబులు వేసినవని సిరియా నిన్న ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేసింది.

ఈ సందర్భంలో సిరియా ప్రధాన ప్రతినిధి డాక్టర్ సలాఎల్ దిన్ సమితి కార్యదర్శికి ఒకలేఖ వ్రాశారు.

ఈ సమస్యపై భద్రతాసంఘం సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరకుండ, ఈ దాడుల గురించి భద్రతా సంఘానికి ఎరుక పరచాలని మాత్రమే సిరియన్ ప్రతినిధి కోరారు.

సిరియన్ అరోపణ పూర్తిగా నిరాధారమైనదని తెలియజేస్తూ ఇజ్రాయిలీ ప్రతినిధి వర్గం ఒక ప్రకటన చేసింది.

ప్రధాని కృశ్చెవ్‌తో అరబ్ రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంట్ బేటీ

మాస్కో, జూన్ 11—అరబ్ రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంట్ మార్షల్ హకీమ్ అమర్ మొన్న ఇక్కడ ప్రధాని కృశ్చెవ్‌ను కలుసుకొని అంతర్జాతీయ సమస్యలను గురించి, ముఖ్యంగా ఉభయదేశాల మధ్య సంబంధాలను గురించి చర్చించినట్టు అరబ్ రిపబ్లిక్ దౌత్యవర్గాలవారు వెల్లడించారు.

సోవియెట్ ప్రధాని కార్యాలయంలో వారు ఒకగంటసేపు సంభాషణలు జరిపారని కూడా వారు తెలియజేశారు.

ఆ సంభాషణల వివరాలను వెల్లడించడానికి ఆ వర్గాలవారు నిరాకరించారు. అయితే ఆ సంభాషణలు అత్యంత మైత్రీ పూర్వక వాతావరణంలో జరిగినవని ఆ వర్గాలవారు చెప్పారు.

ప్రభుత్వ రంగంలోని సంస్థల కార్యకలాపాలు

పరిశీలనకు పార్లమెంటరీ సంఘం నియామకానికి హుకుంసింగ్ సుముఖత్వం

శ్రీ నగర్, జూన్ 11—ప్రభుత్వ రంగంలోని సంస్థలు పనిచేసే తీరును గురించి పరిశీలన జరపడానికి ప్రత్యేక పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయడానికి తాను సుముఖతనేనని లోకసభ స్పీకర్ శ్రీ హుకుంసింగ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్ర శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుల సమావేశంలో శ్రీ హుకుంసింగ్ ప్రసంగిస్తూ ప్రభుత్వ రంగంలోని సంస్థల కార్య కలాపాలను అకౌంట్స్ కమిటీ పర్యవేక్షిస్తున్నప్పటికి సంస్థల పని పెరిగినందువల్ల దానివంతటిని అకౌంట్స్ కమిటీ ఒక్కటే పరిశీలన జరపడానికి వీలుకాదు అన్నారు.

కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని గత సంవత్సరం ఒక ప్రతిపాదన వచ్చినదని, కాని, కొన్ని ఇబ్బందులు పుండడంవల్ల దానిని ఉపసంహరించడం జరిగినదని ఆయన చెప్పారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు పార్టీ భేదాలను మరచి అధికారులు, అనధికారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఉద్బోధించారు.

రాయపూర్, జూన్ 11—అఖిల భారత సర్వోదయ మహాసభ యీ సంవత్సరం నవంబరులో రాయపూర్‌లో జరుగుతుంది.

ఈ మేరకు సర్వసేవా సమాజ్ కేంద్ర సంఘం చేసిన సూచనను రాయపూర్ జిల్లా సర్వోదయ సంఘం నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో అమోదించింది.

ఈ మహాసభకు హాజరుకావలసిందిగా కోరుతూ ఆచార్య వినోబాభావేను ఆహ్వానించాలని కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

ప్రెసిడెంట్ కెనెడీ యూరప్ పర్యటన

తగు ఏర్పాట్లు చేయడానికి లండన్‌కు శాలింగర్ పయనం

వాషింగ్టన్, జూన్ 11— వైట్‌హౌస్ ప్రధాన పత్రికా ప్రతినిధి పియరీ శాలింగర్ నేడు ఇక్కడి నుంచి బయలుదేరి రోమ్, లండన్ నగరాల సందర్శనకు వెడుతున్నారు.

ప్రెసిడెంట్ కెనెడీ యూరోపియన్ పర్యటన సందర్భంలో తుది ఏర్పాట్లు చేయడం ఆయన పర్యటన లక్ష్యం.

జూన్ 22 వ తేదీన ప్రారంభం కానున్న ప్రెసిడెంట్ కెనెడీ పర్యటన సందర్భంగా తగు ఏర్పాట్లు చేయడానికి శ్రీ శాలింగర్ ఈవరకే ఐర్లెండు, పశ్చిమ జర్మనీలను సందర్శించారు.

శాలింగర్ లండన్ వెళ్ళి ఏర్పాట్లు జరిపి నప్పటికీ ప్రెసిడెంట్ కెనెడీ బ్రిటిష్ రాజధానిని సందర్శించక పోవచ్చునని భావిస్తున్నారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌తో ప్రెసిడెంట్ కెనెడి సమావేశం జరపుకొన్నారు.

త్రిశూలి ప్రాజెక్టుపట్ల ఇండియా శ్రద్ధ

నేపాలీ పత్రిక ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 11— త్రిశూలి ప్రాజెక్టు నిర్మాణంలో ఇండియా తీసికొన్న శ్రద్ధ సత్ఫలితాలు నేపాలీ వారపత్రిక సమీక్ష ప్రశంసించింది.

త్రిశూలి ప్రాజెక్టు నిర్మాణంలో ఇండియా అశ్రద్ధ చేస్తున్నదన్న ఆరోపణలను పత్రిక ఇండియా, పత్రిక ఎడిటర్ వ్యయంగా ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి ఇండియాపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవని కనుగొన్నారని తెలియజేసింది.

పకాలంలో ప్రాజెక్టును పూర్తిచేయడానికి అధికారులు, కార్మికులు 24 గంటలు శ్రమిస్తున్నారని ప్రాజెక్టు విషయంలో ఇండియాను విమర్శించడం కృతఘ్నత కాగలదని పత్రికలో పేర్కొన్నది.

ఇండోనీసియా, మలయా, ఫిలిప్పీన్స్‌ల సమాఖ్య

విదేశాంగ మంత్రులు 'సూత్రప్రాయంగా' అంగీకరించినట్టు మనీలాలో ప్రకటన

మనీలా, జూన్ 11—

ఇండోనీసియా, మలయా, ఫిలిప్పీన్స్‌ల మధ్య సన్నిహిత సహకారానికి వీలుగా ఒక సంస్థను ఏర్పాటు చేయడానికి ఆయా దేశాల విదేశాంగ మంత్రులు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు నిన్న ఇక్కడ అధికార రీత్యా ప్రకటించబడింది.

తమ నాయకుల శిఖరాగ్రసభకు తగిన ఏర్పాటు చేసే నిమిత్తం ఇండోనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో, మలయా విదేశాంగ మంత్రి టున్ అబ్దుల్ రజాక్, ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి ఇమ్మాన్యుయేల్ పెలాయిట్‌లు ఇక్కడ చర్చలు జరుపుతున్నారు.

నిన్న రెండు గంటల పాటు చర్చలు జరిగిన తర్వాత వెలువడిన సంయుక్త ప్రకటనలో మలయా, ఇండోనీసియా, ఫిలిప్పీన్స్ సింగపూర్, బ్రిటిష్ బోర్నియో ప్రాంతాలతో కూడిన సమాఖ్య ఏర్పాటుపై పెలాయిట్ ఒక ముసాయిదా ప్రతిపాదించారని తెలియజేసింది.

ఈ ప్రాంతంలోని దేశాల మధ్య సన్నిహిత సహకారానికి ఒక సంస్థను ఏర్పాటు చేయవలెనన్న సూచన డాక్టర్ సుబాంద్రియో, టున్ అబ్దుల్‌రజాక్‌లు సూత్రప్రాయంగా ఆమోదించారని ఆ ప్రకటన వెల్లడించింది.

ఈ సమాఖ్య ఏర్పాటు విషయమై ఫిలిప్పీన్స్ చేసిన ప్రతిపాదనను పరిశీలించడానికి ఒక అడ్‌హాక్ కమిటీని నియమించవట్టు ఆ ప్రకటనలో వెల్లడించారు.

ఈ కమిటీలో మూడు దేశాల ఉప విదేశాంగ మంత్రులు వున్నారు. ఈ సమాఖ్య వివరాలను రూపొందించి నేటి ఉదయం జరగనున్న విదేశాంగ మంత్రుల సభకు తమ నివేదికను వారు సమర్పించవలసి వున్నది.

యూనివర్సిటీలకు 250 స్కాలర్‌షిప్పులు

కేటాయింపుకు గ్రాంట్స్ కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11— దేశంలో విశ్వవిద్యాలయాలకు 250 ఉపకారవేతనాలు కేటాయించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిశ్చయించింది.

నెలకు 200 రూపాయలు లభించగల ఈ ఉపకారవేతనాలను సైన్స్, హ్యూమానిటీస్ పట్టభద్రులలో అర్హులయిన విద్యార్థులకు యిస్తారు.

ఇప్పటి వరకు గ్రాంట్స్ కమిషన్ నేరుగా ఈ ఉపకార వేతనాలను యిస్తున్నది. ఇక నుంచి అంటే 1963-64 విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీలే యిస్తాయి.

అయితే ప్రస్తుతం కమిషన్ యిస్తున్న ఉపకార వేతనాల విషయంలో వీటి కాలపరిమితి ముగిసే వరకు వాటిని కమిషన్ నిర్వహిస్తుంది.

జాతీయ రక్షణ నిధికి బీహార్‌లో మే నెల 15 వ తేదీ వరకు 2.59 కోట్ల రూపాయల సొమ్ము 1,46,414 గ్రాముల బంగారం వసూలైనట్లు పార్లమెంటు వార్త.

పరాకా బరాజ్ నిర్మాణం

1969-70 నాటికిపూర్తిచేయాలని కంట్రోల్‌బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11—పరాకా బరాజ్ ప్రాజెక్టు అనుకున్న రీతిగానే 1969-70 నాటికి పూర్తి కాగలదని నిన్న ఇక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

పరాకా బరాజ్ కంట్రోలుబోర్డు ఇక్కడ సమావేశమై బరాజ్ నిర్మాణాన్ని వత్వరమే పూర్తిచేయడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమం కేంద్ర జలవిద్యుత్ కమిషన్ అధ్యక్షునినాయకత్వాన ఒక సాంకేతిక నిపుణుల బృందాన్ని నియమిస్తారు. 1969-70 నాటికి ప్రాజెక్టును పూర్తిచేయడమే ఈ బృందం లక్ష్యం. తగిన అర్హతలున్న సూపరింటెండెంట్ ఇంజనీరును నియమించాలని కూడా బోర్డు నిర్ణయించింది.

ప్రాజెక్టుకు అవసరమైన ముఖ్యమైన పరికరాల సన్నింటిని సమకూర్చడానికి నిర్మాణంలో వున్న అటంకాలను తొలగించడానికి హెచ్చు ప్రాముఖ్యాన్ని యివ్వాలని కూడా బోర్డు సంకల్పించింది.

68.49 కోట్ల రూపాయల అర్థంతో నిర్మిస్తున్న పరాకా ప్రాజెక్టువల్ల కలకత్తా రేవుకు రక్షణ ఏర్పడి భద్రావతి - హుగ్లి నదిపై నౌకాయానం సులభతర మవుతుంది.

కేంద్ర నీటి పారుదల విద్యుత్శక్తి స్టేట్ మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ అధ్యక్షతన జరిగిన కంట్రోలు బోర్డు సమావేశానికి పశ్చిమ బెంగాల్ నీటిపారుదల మంత్రి శ్రీ ఎ. కె ముఖర్జీ, కేంద్ర నీటి పారుదల విద్యుత్శక్తి శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. పట్టాభి, కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల శాఖ కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వర అయ్యర్, పరాకా బరాజ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఆర్. బి. చక్రవర్తి, కంట్రోల్ బోర్డు సభ్యుడు, కార్యదర్శి అయిన శ్రీ కె. కె. ప్రాన్లీలు కూడా హాజరయ్యారు.

లైబీరియాలో విద్యాభివృద్ధి పథకాలు

రూపొందించడానికి ఇండియా తోడ్పాటు

న్యూఢిల్లీ, జూన్ 11— లైబీరియాలో విద్యాభివృద్ధికి దీర్ఘకాలిక పథకాలను రూపొందించే విషయంలో ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం విద్యావేత్తల ప్రతినిధి వర

ఇండియా, చైనాల మధ్య దీర్ఘకాలిక సంఘర్షణ

ఉభయ దేశాలకు హానికరమేనని దిబ్రూఘర్‌లో ప్రధాని నెహ్రూ విశదీకరణ

దిబ్రూఘర్, జూన్ 10—

శత్రు చర్యలు చిలికి చిలికి గాలివానగా మారి ప్రపంచశాంతికి ముప్పు తేగల ప్రమాదం వున్నందున ఇండియా, చైనాలమధ్య దీర్ఘ కాలంపాటు సంఘర్షణ కొనసాగడం ఉభయదేశాలకు హానికరమే నని ప్రధాని నెహ్రూ ఇక్కడ వివరించారు.

నేడు ఢిల్లీకి బయలుదేరడానికి ముందు శ్రీ నెహ్రూ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియాపై చైనా దురాక్రమణ విషయంలో అగ్నేయాసియా దేశాల వైఖరి ఏమిటన్న ప్రశ్నకు జవాబుగా ఆ దేశాలు మన పట్ల స్నేహ భావంతోనే వున్నవనీ అయితే అప్పుడప్పుడు చైనా వత్తిడి వల్ల అవి దానివైపు కొంత మొగ్గు చూప వలసి వస్తున్నదని అన్నారు.

సోవియెట్ యూనియన్ మనవట్ల మిత్ర భావంతో వున్నదని పరోక్షంగా అది మనకు సహాయ పడుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

అత్యవసర పరిస్థితిని కొనసాగించడాన్ని గురించిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ బదులు చెబుతూ చైనా యింతలో మన భూభాగంపై తిరిగి దాడి జరపక పోవచ్చునని, అయినా మనం ఆలా విశ్వసించి ప్రమత్తులము కాకూడదని అన్నారు.

ఈ విషయంలో మనం సన్నద్ధులము కావడం వల్ల చైనా రెచ్చిపోనవసరం లేదన్నారు.

మనం కొలంబో ప్రతిపాదనలను ఆమోదించామని, అయితే చైనా వాటిని ఆమోదించడం, అమలుజరపడం చేయలేదని నెహ్రూ వివరించారు.

మరొక ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ దురదృష్టవశాత్తు పాకిస్తాన్ ఇండియాను ద్వేషించడమే తన విధానంగా పెట్టుకొన్నదని, బహుశా మనం తనపై దాడి చేయగలమన్న భయంతో అది యిలా వ్యవహరిస్తూ వుండవచ్చునని అంటూ అన్ని దేశాలతోను స్నేహంగా జీవించాలన్నది మన విధానమన్నారు.

పాకిస్తాన్‌తో కాశ్మీర్ సమస్యపై నెంబన్నే చర్చలు జరిగే అవకాశం లేదని ప్రధాని చెబుతూ, వీలుకానికి శాంతియుతంగా ఈ వివాదాన్ని పరిష్కరించుకొనే మార్గాన్ని కనుగొనడానికి ఇండియా ఎన్నడూ సిద్ధంగానే వున్నదన్నారు.

తూర్పు పరిహద్దు ప్రాంతాన్ని అస్సాంలో కలిపివేసే సమస్యనుగురించి శ్రీ నెహ్రూ వివరిస్తూ ఇందుకు ఏపార్టీలకు సుముఖంగా లేరని స్పష్టంచేశారు.

శ్రీ నెహ్రూ న్యూఢిల్లీకి బయలుదేరడానికి ముందు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలోకూడా ప్రసంగించారు

ఎరువుల పంపిణీ పథకాల అమలు

రాష్ట్ర ప్రభుత్వంచే 50 లక్షల రూపాయలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10 — అన్ని జిల్లాలలోను ఎరువుల పంపిణీ పథకాలను అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఇందు నిమిత్తం పమితులు, నాన్ పమితులకు సొమ్ము కేటాయించడానికి 50 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

1963-64 సంవత్సరానికి ఈ పథకాలను రూపొందించారు.

అమోనియం సల్ఫేట్, ఇతర నత్రజని సంబంధమైన ఎరువులు. సూపర్‌ఫాస్ఫేట్, ఇతర ఫాస్ఫేట్ సంబంధమైన ఎరువులు మిశ్రమం చేయడానికి ధరల నిర్ణయసంఘం ఆమోదించింది.

మిశ్రమ ఎరువులయిన అమోనియం ఫాస్ఫేట్, నైట్రోఫాస్ఫేట్, పేడకనగవింది, ఆముదపింది. వీటిని పంపిణీ చేస్తారు.

ఋణ సహాయం చేయడంలో ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున గరిష్ఠ పరిమితిగా నిర్ణయించారు.

వరి, రాగి, జొన్న, పంటలకు ఎకరానికి 35 రూపాయలు, ప్రత్తితోసహా ఇతర అన్ని రకాల వాణిజ్యపు పంటలకు ఎకరానికి 35 రూపాయలు ఋణ సహాయం చేయబడుతుంది.

పండ్లు, కాయకూరలు, పుగాకు పంటలకు ఎకరాకు 70 రూపాయలు, తక్కెర పంటకు ఎకరానికి నూరు రూపాయలు చొప్పున ఋణ మివ్వబడుతుంది.

పంచాయతీ సమితులకు ఋణాలను మంజూరుచేసే అధికారాన్ని జిల్లా వ్యవసాయ శాఖాధికారులకు అప్పగించారు.

ఈ ఋణాలపై నూటికి ఆరు రూపాయల వడ్డీ వసూలుచేస్తారు.

దాదాపు ఎనిమిది మాసాల తర్వాత బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో షేర్ల తట్టా వ్యాపారాన్ని తిరిగి జూన్ 10 వ తేదీ ఉదయం ప్రారంభించారు.

ప్రజలలో కాంగ్రెసు సిద్ధాంతాల ప్రచారం

సమగ్ర పథకాన్ని రూపొందించడానికి అధిష్ఠాన వర్గం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 10 — దేశంలో ఇటీవల జరిగిన ఉపఎన్నికల ఫలితాలు కాంగ్రెసు ప్రతిష్ఠను కొంత పరకు దెబ్బతీసినవని, కాంగ్రెసు పార్టీ తిరిగి బాగా పుంజుకొనాలంటే పి. ఎస్. పి జనసంఘం, స్వతంత్ర, కమ్యూనిస్టు పార్టీలకు కలిసి ఎంత బలం వున్నదో అంత బలంగా పార్టీని నిర్మించడం అవసరమని కాంగ్రెసు అధిష్ఠానవర్గం భావించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు సిద్ధాంతాలను ప్రజలలో బహుళ ప్రచారం చేయడానికి అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య విస్తృతమైన పథకాన్ని రూపొందిస్తున్నట్లుకూడా తెలియ వచ్చింది. పట్టణాలు, గ్రామాలలో గౌరవకార్యకర్తలను, జీతం చెల్లింపు పద్ధతిపై మరికొంతమంది కార్యకర్తలను ఏర్పాటు చేయడానికి ఆయన సంకల్పించారు. అదే సమయంలో కాంగ్రెసు సేవాదళం సంఖ్యను పెంచడానికి తీవ్ర కృషి జరుగుతుంది.

మండల, తాలూకా, జిల్లా స్థాయిలలో కృష్ణప్పల మధ్య జరిగిన అంగీకారాన్ని బట్టి నిర్ణయించి బదినట్టు శ్రీ కెనెడీ తెలియజేశారు.

అవసరమైన గ్యారంటీలతో కూడిన విధంగా అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని చేసుకొనే ఉద్దేశ్యంతో ఈ చర్చలు ప్రారంభిత మన్నట్లు ఆయన తెలిపారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై సమగ్రమైన ఒప్పందాన్ని త్వరలో సాధించడానికి వీలుగా మాస్కోలో ఉన్నత స్థాయి చర్చలు జరగాలని ప్రెసిడెంట్ కెనెడీ, ప్రధాని కృశ్చెవ్, ప్రధాని మాక్మిలన్‌లు అంగీకరించారని ఈ ప్రకటనలో తెలియజేశారు.

"గత చరిత్ర అనుభవాలను దృష్టిలో పెట్టుకునే కడు జాగరూకతతో వ్యవహరించగలమని ఆశిస్తున్నాను" అని శ్రీ కెనెడీ అన్నారు.

ఇక్కడి అమెరికన్ యూనివర్శిటీలో ప్రెసిడెంట్ కెనెడీ ప్రసంగిస్తూ పై విధంగా ప్రకటించారు.

మాస్కోలో జరగనున్న సమావేశాన్ని శిఖరాగ్ర సభగాను, లేదా మూడు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంగాను జరపాలని మూడుదేశాల అధినేతలు లోగడ చేసుకున్న ఒడంబడికలో పేర్కొనబడ లేదని ఇక్కడి అధికార వర్గాలు తెలియజేశాయి.

మూడు అగ్రరాజ్యాల అధినేతలకు వన్నిహితంగా వుండే ప్రత్యేక ప్రతినిధుల మధ్య ఈ చర్చలు జరుగుతాయని ఈ వర్గాలు వెల్లడించినవి.

ఇతర దేశాలు వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు జరుపనంతకాలం, అమెరికాకూడా అట్టి పరీక్షలు జరుపబడని ప్రెసిడెంట్ కెనెడీ తన ప్రకటనలో విశదీకరించారు.

వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలను అమెరికా మాత్రం మొదటగా పునః ప్రారంభించబోదని ఆయన స్పష్టీకరించారు.

మాస్కో చర్చలు వచ్చే జూలై మధ్య భాగంలో ప్రారంభం కాగలవని భావిస్తున్నారు.

"ప్రపంచ శాంతిని సాధించడమే ప్రధాన సమస్య"గా భావించాలని శ్రీ కెనెడీ అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని సాధించడంలో రష్యా నాయకులు మరింత విజ్ఞతతో వ్యవహరించడానికి అమెరికా కోర్చుడగలదని ఆయన వాక్రుచ్చారు.



అంతర్జాతీయ జీవనాన్ని ప్రోత్సహించే కార్యక్రమం పరంగా రెండు మాసాలపాటు అమెరికాలో నివసించడానికి వెళ్ళిన ఇండియాలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జట్టు. 116 మందిగల ఈ జట్టులో అన్ని వృత్తులవారు, విద్యార్థులు, గృహిణులుకూడా వున్నారు. ఇండియానుంచి వెళ్ళడానికి ముందు ఓరియెంటేషన్ శిక్షణ పొందుతున్నప్పటి చిత్రం

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై అమెరికా, రష్యా, బ్రిటన్‌ల చర్చలు

సత్వరం ఒప్పందం సాధనకై త్వరలో మాస్కోలో జరుగనున్నట్టు కెనెడీ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 10—

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై సత్వర నిర్ణయాన్ని తీసుకొనడానికి వీలుగా అమెరికా, బ్రిటన్, రష్యాలు మాస్కోలో త్వరలో చర్చలు ప్రారంభించగలవని ప్రెసిడెంట్ కెనెడీ నేడిక్కడ ప్రకటించారు.

అమెరికా, బ్రిటన్, రష్యాలు చర్చలు జరపాలని తనకు ప్రధాని మాక్మిలన్, ప్రధాని పునః పరిశీలించగలమని కెనెడీ అన్నారు.

నిరాయుధీకరణకు 1920 నుంచి అమెరికా కృషి చేస్తున్నదని, నిరాయుధీకరణ అవకాశాలు స్వల్పంగా వున్నప్పటికి అమెరికా తన కృషిని కొనసాగిస్తుందని ఆయన ఉద్ఘాటించారు.

అణ్వస్త్ర పరీక్షలను రద్దు చేయడమే తమ ఆశయమని ఆయన అన్నారు.

ఈ నెలాఖరులో కెనెడీ, మాక్మిలన్‌ల మధ్య జరగనున్న సమావేశంలో అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కోలో జరగనున్న చర్చలలో తమ ప్రతినిధులకు తుది ఆదేశాలు ఇవ్వగలరని అభిజ్ఞవర్గాలవారు వెల్లడించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం అణ్వస్త్రాల పోటీని అరికట్టగలదని ప్రెసిడెంట్ కెనెడీ ఉద్ఘాటించారు.

దానివల్ల మానవాళికి భద్రత చేకూరి యుద్ధసన్నాహాలను తగ్గించగలదని ఆయన అన్నారు.

అమెరికా ఎన్నడూ యుద్ధం ప్రారంభించబోదని ప్రసంగాలకి తెలుపుచున్నని కెనెడీ ప్రకటించారు. "మేము యుద్ధాన్ని కోరడంలేదు" "యుద్ధం వస్తుందని భావించడంలేదు." అని ఆయన చెప్పారు.

"ఇతరులు కోరిన పక్షంలో మేమూ యుద్ధానికి సన్నద్ధులం కాగలం, యుద్ధాన్ని నివారించడానికి మేము జాగ్రత్తగానే వుంటాము.

"సోవియెట్ యూనియన్‌వల్ల, శాంతి సంబంధాల వల్ల అమెరికా తన వైఖరిని పునఃపరిశీలించుకొంటుంది." అని ఆయన అన్నారు.

మాస్కో ప్రకటన

మాస్కో, జూన్ 10—అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై మాస్కోలో చర్చలు పునః ప్రారంభించడానికి మూడు అగ్రరాజ్యాలయిన రష్యా, అమెరికా, బ్రిటన్‌లు అంగీకరించినవని ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నేడిక్కడ ప్రకటించింది.

ఈ చర్చలు జూలై మధ్య భాగంలో ప్రారంభిత మగలవని ఈ పత్రిక వెల్లడించింది.

లండన్ ప్రకటన

లండన్, జూన్ 10— అణ్వస్త్ర పరీక్ష నిషేధంపై రష్యా ప్రభుత్వంతో ప్రెసిడెంట్ కెనెడీ ప్రధాని మాక్మిలన్‌ల ప్రత్యేక ప్రతినిధులు చర్చించడానికి వచ్చే జూలై మధ్య భాగంలో మాస్కోలో జరగనున్నట్టు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

నేపాల్‌రాజు 44 వజన్మదినోత్సవం

న్యూఢిల్లీలో

న్యూఢిల్లీ, జూన్ 11— అఖిలభారత హిందూ మహాసభ ఆధ్యర్యాన విన్న ఇక్కడ నేపాల్‌రాజు మహేంద్ర 44 వ జన్మదినోత్సవం జరిగింది.

ఈ సందర్భంలో జరిగిన సభలో ఇండియాలోని నేపాల్ రాయబారి ప్రొఫెసర్ యదునాథ్ ఖనాల్ మాట్లాడుతూ, రాజు మహేంద్ర నేపాల్‌ను ప్రజాస్వామ్యం వైపు నడిపిస్తున్నారని ప్రజల రాజకీయాలలో పాల్గొనడానికి అవకాశమిచ్చిన 1951 విప్లవాన్ని నుస్థిరం చేయడానికి ఆయన యత్నిస్తున్నారని అన్నారు

అంతకుముందు హిందూ మహాసభ అధ్యక్షుడు ప్రొఫెసర్ వి. జి దేశపాండే మాట్లాడుతూ ఇండియాతోపాటు నేపాల్ కూడా హైందవ నాగరికతకు ప్రతిబింబమని చెప్పారు.

టి.ఎన్.ఎం. రామచంద్రన్

న్యూఢిల్లీ, జూన్ 10—మద్రాసు పురాతత్వ శాఖ స్పెషల్ ఆఫీసర్ శ్రీ టి. ఎన్. ఎం. రామచంద్రన్‌ను కేంద్ర రేడియో సమాచార మంత్రిత్వశాఖకు చెందిన కార్యక్రమ సలహా మండలి సభ్యుడుగా మరొక రెండేళ్ళపాటు నియమించారు.

కేంద్ర ప్రభుత్వం గమలు, ఇంధన శాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవీయ జూన్ 8 వ తేదీ ఉదయం కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్‌తో, పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరమీనన్‌తో కొచ్చిన్‌లో పెట్రోల్ శుద్ధి కర్మాగారాన్ని స్థాపించడానికి సంబంధించిన వివిధ సమస్యల గురించి చర్చలు జరిపినట్టు తిరువేంద్రం వార్త.

ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం

హైదరాబాద్‌లో 23 వ తేదీన ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10—ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశంలో ప్రవేశ పెట్టనున్న తీర్మానాలలో శ్రీ కొత్త రఘురామయ్య ఇటీవల తెలంగాణా పర్యటనలో చేసిన ప్రసంగాలకు సంబంధించిన తీర్మానం కూడా కలదని నేడిక్కడ తెలియవచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఈ నెల 23 వ తేదీన ఇక్కడ జరగనున్నది

ఈ సమావేశంలో ప్రవేశ పెట్టనున్న తీర్మానంలో శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగాలు కాంగ్రెసు సంస్థ ప్రతిష్ఠను భంగపరచేవిగాను, క్రమ శిక్షణను ఉల్లంఘించేవిగాను వున్నవని పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలు "సక్రమంగాను, స్వేచ్ఛగాను" నిర్వహించడానికి వీలుగా కొత్త రిటర్నింగ్ అధికారులను నియమించే విషయంలో జోక్యం చేసుకొనాలని ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేస్తూ, మరొక తీర్మానాన్ని ప్రవేశపెట్టగలరని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

శ్రీ తులసిదాస్ జాదవ్ తెనాలి, మరికొన్నిచోట్ల చేసిన ప్రసంగాలనుబట్టి వచ్చిన వార్తలవల్ల ఆయన ఎన్నికలను సక్రమంగా నిర్వహించ లేరని ప్రదేశ్ కాంగ్రెసు భావిస్తున్నదని తెలియ జేసే తీర్మానాన్ని కూడా ప్రవేశ పెట్టగలరని తెలుస్తున్నది.

శ్రీ పున్నయ్య రాజీనామా చేసే సూచన

ఎ. ఐ. సి. సి. ఆదేశాను సారం శ్రీ కోట పున్నయ్య ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి పదవికి రాజీనామా చేయగలరని ప్రదేశ్ కాంగ్రెసు వర్గాలద్వారా తెలియ వచ్చింది.

జూన్ 23 వ తేదీన జరగనున్న సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి పదవికి మరొకరిని ఎన్నుకుంటారు.

మన సరిహద్దులలో కొత్తగా 26 వరకు గస్తీ స్థావరాలు

—పెకింగ్ నెలకొల్పినట్టుగా ప్రకటన

ఖట్మాండూ, జూన్ 10—

చైనా, భారత సరిహద్దులలో "వాస్తవంగా అధీనంలోవున్న రేఖకు" తమ వైపున 20 కిలో మీటర్ల ప్రాంతంలో 26 సివిలియన్ గస్తీ కేంద్రాలను నెలకొల్పినట్టు చైనా ప్రధాని చౌఎన్-లై పేర్కొన్నారని ఇక్కడి నుంచి ప్రచురితమయ్యే "మదర్‌లాండ్" అనే ఇంగ్లీషు దిన పత్రిక ప్రకటించింది

"మదర్‌లాండ్" పత్రిక ఎడిటర్, మరొక ఖట్మాండూ వార్తాపత్రిక ఎడిటర్ కోను, నేపాల్ ప్రభుత్వ పబ్లిసిటీశాఖ డైరెక్టర్‌తోనుకలసి చైనాలో పర్యటించిన తర్వాత నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు.

ఈ విషయాన్ని కొలంబోపథ రాజ్యాలకు, భారత ప్రభుత్వానికి తెలియజేసినట్టు ఈ నేపాల్ పత్రికా ప్రతినిధి వర్గానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చౌ ఎన్-లై చెప్పారట

ఇండియా, చైనా వివాద పరిష్కారానికి బాండుంగ్ సమావేశంవంటి మరొక సమావేశం జరగాలన్న భావం చైనా ప్రధానికి లేదని ఈ ఇంటర్వ్యూను గురించి ప్రచురితమైన వార్త తెలియచున్నది.

"ఇండియా అభ్యంతరాల కారణంగా కొలంబో రాజ్యాల మధ్యవర్తిత్వ కృషి విఫలమైనందున" మరొక బాండుంగ్ సమావేశం జరిపినా, ఈ వివాద పరిష్కారానికి జరిగే మధ్యవర్తి కృషి ఫలింతతోదని ఆయన అన్నారట.

ఇండియా చైనాపై సైనిక చర్యకు దిగితే దానిని నివారించవలసిందిగా చైనా ముందు కొలంబో రాజ్యాలను కోరగలదని, ఆ రాజ్యాలు ఈ కృషిని సాగించలేకపోతే "ఆత్మరక్షణ" కోసం చైనా తగు చర్య తీసుకొనగలదని చౌఎన్-లై ఈ ఇంటర్వ్యూలో పేర్కొన్నారట.

సిరిమావోకు నెహ్రూ లేఖ

కొలంబో, జూన్ 10—

కొలంబోలోని భారత హైకమిషనర్ శ్రీ బి. కె. కపూర్ నేటి మధ్యాహ్నం సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేను కలుసుకొని చైనా, ఇండియా సరిహద్దు వివాదంపై ప్రధాని నెహ్రూ రాసిన లేఖను ఆమెకు అందజేశారు.

సింహళంలోని భారతీయులను గురించిన ఒక లేఖనుకూడా ఆయన సిరిమావోకు అందజేసినట్టు తెలుస్తున్నది.

ఈ లేఖల వివరాలు ఏమిటో తెలియలేదు.

ఇండియా, చైనాల మధ్య సంబంధాలను పునరుద్ధరించడానికి నేపాల్ "మంతెన"వలె వ్యవహరించాలని చౌఎన్-లై సూచించారట.

చైనా-భారత సరిహద్దు వివాదం సామరస్య పూర్వకంగా పరిష్కారం కావాలని తాను ఆశిస్తున్నట్టు చౌఎన్-లై ఈ ఇంటర్వ్యూలో చెప్పారట

ఈ ఇంటర్వ్యూ 110 నిమిషాలు జరిగింది.

ఉప ఎన్నికలలో ప్రతిపక్షాల కలయిక

"ఎంత పెండ్లి" వంటిదని హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విమర్శ

ఝుంఝుని (రాజస్థాన్), జూన్ 10—

ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో ప్రతిపక్షాల పొత్తు "అసంగతమైన వివాహం" వంటిదని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడ విమర్శించారు.

ఆయన ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ ఉప ఎన్నికలలో పొత్తుపడుచుకొన్న పార్టీలకు కాంగ్రెసును వ్యతిరేకించడం తప్ప మరొక నిర్దుష్టమైన విధానమేదీ లేదని అన్నారు

కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాల సమైక్యం కావడంలో తప్పు ఏదీ లేదనీ అయితే తమ కార్యక్రమాలను నిర్మరించడం శోచనీయమని శ్రీ శాస్త్రి విమర్శించారు.

కొన్ని ప్రతిపక్షాల సమైక్యానికి ఇటీవల లక్నోలో జరిగిన సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ అది పూర్తిగా విఫలమైనదని ఆయన అన్నారు.

కాంగ్రెసు పార్టీని ప్రజలు ఇలవరచిన వంతకాలం అట్టి ఐక్య సంఘటనలు దేశసేవ మంచి తమను మళ్ళించజాలవని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

ప్రతిపక్షాలు కాంగ్రెసు పార్టీని అన్ని విధాలుగా విమర్శించవచ్చు. అయితే దానికి ముందు తమ ఇల్లు చక్కపెట్టుకోవాలి అని ఆయన అన్నారు.

"గాజు మేడలలో నివసించేవారు ఇతరుల ఇళ్ళపై రాళ్ళు రువ్వరాదు" అని ఆయన అన్నారు.

శ్రీ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు :

"ఈ ప్రతిపక్షాల వారు ఎన్నికైన నతర్వాత విభిన్నమైన ధోరణులను అవలంబిస్తుంటారు. ఉదాహరణకు డాక్టర్ లోహియా, రాజాజీలను తీసుకొనండి. డాక్టర్ లోహియా కొన్ని విషయాలలో సోషలిజానికి నుముఖంగా ప్రసంగిస్తారు. రాజాజీ అన్నింటిని ప్రయివేట్ రంగానికి అప్పగించాలంటారు.

"కాంగ్రెసు పార్టీకి ప్రధానంగా రెండు లక్ష్యాలు వున్నాయి. ఒకటి- దేశ సమైక్యం సాధనకు కృషిచేయడం. రెండు- దేశంలో పేదరికాన్ని, ఉద్వాసన రూపుమాపి, సమానత్వాన్ని సాధించడం. ఈ మేరకు ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తున్నది. కాంగ్రెసుపార్టీ ప్రతిష్ఠిమానాన్ని పూర గొంటున్నది కూడా."

"లోకసభకు జరిగిన మూడు ఉప ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ఓడిపోయింది కాబట్టి అధికారం నుంచి కాంగ్రెసు పార్టీ వైదొలగాలని, ప్రధాని నెహ్రూ రాజీనామా చేయాలని కోరడం ఆశ్చర్యంగా వుంది మొత్తం పార్లమెంట్ ఈ మూడు స్థానాలతోనేలేదు. ఈ ఎన్నికలలో గెలుపొందిన వారు కాంగ్రెసు పార్టీ రాజీనామా ఇవ్వాలి గోల చేస్తున్నారు. ఎన్నికలలో వారు గెలవడం అరుదు కావడమే ఈ గోళకు కారణం కావచ్చు.

"పెక్కు ఉప ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ గెలిచింది. వాస్తవానికి జనరల్ ఎన్నికలు ముగిసిన తర్వాత జరిగిన ఉప ఎన్నికలలో ఎక్కువ సీట్లు కాంగ్రెసు పార్టీయే గెలుచుకొన్నది. అయితే కాంగ్రెసు పార్టీ తన విజయాలను గురించి ఎప్పుడు ఘనంగా చెప్పుకొనలేదు.

"అమోహ ఉప ఎన్నికలలో ఆదార్య కృపలాని జనసంఘం సహాయాన్ని కోరితిడు కాని ఆయన కోసం అనేకమంది జనసంఘం వలంటీర్లు ప్రచారం చేసిన విషయం వాస్తవం. అదేవిధంగా ఆ నియోజకవర్గంలో మత వాతావరణం కూడా ఏర్పడింది.

రక్షణ సన్నాహాలు

శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో రక్షణసన్నాహాలను గురించి. అవినీతి సమస్యను గురించి కూడా ప్రస్తావించారు.

రక్షణ సన్నాహాలను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు :

"ఆయుధాలను తయారు చేయడానికి దేశంలో ఆరు ఫ్యాక్టరీలను నిర్మించడం జరిగింది. ఇండియాకు అన్ని రకాల ఆయుధాలు, సామగ్రి అవసరం. ఇండియా తక్షణ అవసరాలను యెదుర్కొనే నిమిత్తం ఆయుధాలను సేకరించడానికి అనేక ప్రతినిధి వర్గాలు విదేశాలకు వెళ్లినవి. దీర్ఘకాలిక అవసరాలకు ఇండియా తనకు తానుగా అన్నిరకాల ఆయుధాలను ఉత్పత్తి చేసుకొనగలగాలి. సహజంగానే ఆయుధోత్పత్తివల్ల ఆర్థికాభివృద్ధి కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వుంటుంది. అయితే ఆర్థికంగా అభివృద్ధి చెందకుండా మనము సైనికాభివృద్ధిని సాధించజాలము. ప్రజాళిని బట్టి చేసే సమస్య లేవీలేదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

"ఇండియా, చైనాల మధ్య తిరిగి యుద్ధం జరుగుతుందో లేదో నేను ఖచ్చితంగా చెప్పజాలను ఎందువల్లనంటే కొలంబో ప్రతిపాదనలను చైనా ఇంతవరకు ఆమోదించలేదు. వాటిని మనము ఎట్టి మినహాయింపులు లేకుండా చాలా కాలం క్రితమే ఆమోదించాము "

అవినీతిని గురించి ప్రస్తావిస్తూ తగిన ఆధారాలు వున్నపక్షంలో మంత్రుల విషయంలో నైనా, ఇతరుల విషయంలో నైనా దాన్ని విచారించడం వ్యాజ్యసమ్మతమని శ్రీ శాస్త్రి అన్నారు.

పోప్ జాన్‌కు జనరల్ అసెంబ్లీ జోహార్లు

నూయార్క్, జూన్ 11—పోప్ జాన్‌కు విన్నవమితి జనరల్ అసెంబ్లీ జోహార్లు అర్పించింది.

"మానవేతిహాసంలో మహత్తర ఆధ్యాత్మిక నాయకులలో ఆయన ఒక"రని జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ జి పోప్ జోహార్లు అర్పించారు.

విన్నవ అదర్శాలకు చెందిన వారైనప్పటికి ప్రజలందరు కలసిమెలసి వుండాలన్నది పోప్ జాన్ ఆదర్శమని ఆయన అన్నారు.

సామిక న్యాయం, అందరికి సమానత్వం మొదలైన ఆదర్శాల కోసం పోప్ కృషి చేశారని ఆయన వాక్రుచ్చారు.

శ్రీ జాన్ బోధలు అందరికి అనుసరణీయాలని ఆయన చెప్పారు.

తేజ్‌పూర్‌లోని భారత సేనలు

పటిష్ఠంగా వున్నవని ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 10—తేజ్‌పూర్‌లో మన సేనలు పటిష్ఠంగా వున్నవని నేటి మధ్యాహ్నం అస్సాం నుంచి ఇక్కడికి తిరిగిరాగానే ప్రధాని నెహ్రూ తెలిపారు.

రైల్వేమంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌కూడా ఆదే విమానంలో నెహ్రూతోపాటు ఢిల్లీకి తిరిగివచ్చారు.

విమానాశ్రయంలో విదేశాంగవ్యవహారాల సహమంత్రి శ్రీ దినేశ్‌సింగ్, శ్రీమతి కృష్ణ హతీ సింగ్‌లు శ్రీ నెహ్రూకు స్వాగతం చెప్పారు.

విపరీత వర్షాల కారణంగా తాను వీపాన్ ప్రాంతంలో పర్యటించలేకపోయి నందుకు శ్రీ నెహ్రూ విచారం వ్యక్తంచేస్తూ మరికొంత కాలం తర్వాత తాను అక్కడికి వెళ్ళగలనని ఆశిస్తున్నానన్నారు.

పెత్తందారు

"బహు భాషావేత్త"

"రవీంద్ర భారతి" లో నాటక కళలో శిక్షణ

ప్రభుత్వం యోచిస్తున్నట్టు అనంతపురంలో మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు వివరణ

అభ్యుదయ కళా సమితి నిర్వహించిన నాటికల పోటీలు ముగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అనంతపురం, జూన్ 11—హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిని నాటక కళా శిక్షణ కేంద్రంగా వినియోగించేటట్టు చేయాలని యోచిస్తున్నట్టు మంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు వెల్లడించారు.

అభ్యుదయ కళా సమితి వారు నిర్వహించిన నాటికల పోటీలు ముగింపు సందర్భంలో ఏర్పాటు చేయబడిన సభలో మంత్రి శ్రీ అప్పారావు విజేతలకు బహుమతులు అందజేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ మజరుల్‌హక్ ప్రారంభించిన ఈ పోటీ ప్రదర్శనలు ఏడవ తేదీతో ముగిశాయి. ముగింపునాటి సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జె. వి. నాగిరెడ్డి అధ్యక్షత వహించారు.

అభ్యుదయ కళా సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. విజయరెడ్డి స్వాగతం చెప్పారు. సమితి కార్యదర్శి శ్రీ కె. సత్యరంగారావు మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

సాంస్కృతిక శ్రీ అప్పారావు చేసిన సేవను ఆ సన్మాన పత్రంలో ప్రస్తుతించారు.

కేవలం కళాపిపాసతో నాటకాలను ప్రదర్శించి కనీసం ఖర్చులకోసమైనా ప్రవేశరుసుం ద్వారా కొంత సంపాదించడానికే ఉత్సాహపడకుండా ముందుకువచ్చే యువనటులను నటులను వాణిజ్య సమస్యల సమస్య విరుగుపడుతున్నదని ఈ విషయంలో మంత్రి ఔత్సాహిక నాటక ప్రదర్శనాలకు సన్నుమిపహాయించు ఇవ్వించాలని కూడా సన్మాన పత్రంలో కోరారు.

మంత్రి శ్రీ అప్పారావు సన్మానానికి సమాధానం చెబుతూ సన్ను విషయంలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారితో సంప్రతిస్తామని అన్నారు.

నినిమాలు వచ్చిన తర్వాత నాటకాలు కొంత దెబ్బతిన్నమాట నిజమేనని, అయితే కృషి మాత్రం బాగానే జరుగుతున్నదని, మొత్తం దేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే నాటకకళ బాగా వృద్ధి అయిందని శ్రీ అప్పారావు వివరించారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన అఖిల భారత నాటకోత్సవాలకు ప్రతి రాష్ట్రం నుంచి ఒకటి రెండు గ్రూపులు మాత్రమే రాగా ఆంధ్రప్రదేశ్ నుంచి 24 గ్రూపులు ప్రదర్శనలకు అవకాశాన్ని కోరడాన్నిబట్టి ఆంధ్ర ప్రతిభను అంతా మెచ్చుకొన్నారని మంత్రి తెలిపారు.

ఇనుప నాటక కళను తగినంతగా అభివృద్ధి చేసుకోలేకుండా పోతున్నామని, ఒక సారి ప్రదర్శించిన నాటకాన్ని మరల ప్రదర్శించడం జరగడంలేదని, రష్యాలో నిన్న బోల్షాయ్ థియేటర్‌లో నాలుగయిదు వందల మందికి కొన్ని నాటకాలలో తర్ఫీదు నిచ్చి ఒకేనాటకాన్ని రెండు మూడు సంవత్సరాలు కూడా ప్రదర్శిస్తారని, మనం అ విధంగా చేయడం లేదని ఆయన అన్నారు.

ఇటీవల ఇంగ్లండ్ నుంచి ఒక కంపెనీవారు వచ్చి నాటకప్రదర్శన లిచ్చి వెడుతూ మమ అక్కడకు ఆహ్వానించారు. కాని మన నాటకకళను యింకా అక్కడ లభ గలిగిన పత్రా లేదని ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లోనున్న రవీంద్ర భారతిని నాటక కళాభివృద్ధికి తగినట్టు చేసే కేంద్రముగా ఉపయోగించాలని భావిస్తున్నట్టు వెల్లడించి ఈ విషయమై ముఖ్యమంత్రితో సంప్రతిస్తామని మంత్రి శ్రీ అప్పారావు వివరించారు.

నాటక కళలో అనంతపురం కు విశిష్ట స్థానమున్నదని, నాటక కళా పరిషత్ ఉత్సవాలు ఈ సారి ఇక్కడ జరిగితే బాగుంటుందని ఆయన అన్నారు.

కార్యదర్శి శ్రీ కె. సత్యరంగారావు ప్రసంగిస్తూ ఈ సారి నాటక కళా పరిషత్ ఉత్సవాలను తప్పక ఇక్కడకు ఆహ్వానిస్తామని జిల్లా ప్రజల తరపున హామీ ఇచ్చారు.

పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించగల శ్రీయుతులు రొద్దం హనుమంతరావు వి. వెంకటాచలం, కిట్టా కృష్ణయ్యగారలకు పూలదండలు వేసి సన్మానించారు. తర్వాత మంత్రి ప్రదర్శకులకు బహుమతులు అందజేశారు.

ఉత్తమ ప్రదర్శన: ప్రథమ బహుమతి "వెలుగు శిఖరం" (ఫ్రెండ్స్ ఆర్ట్స్ ఆసోసియేషన్, అనంతపురం), ద్వితీయ బహుమతి "టీ కప్పులోతుపాన్" (లలిత కళాపరిషత్, అనంతపురం) ఉత్తమ నటుడు: ప్రథమ బహుమతి శ్రీ ఎస్. వి శేషయ్యశర్మ (వెంకన్నపురంలో "వంతులు"), ద్వితీయ బహుమతి: శ్రీ నుబ్బారావు (టీ కప్పులో తుపాన్): ఉత్తమనటి: ప్రథమ బహుమతి కుమారి సుజాత (టీ కప్పులో "నిర్మల").

శ్రీయుతులు కె. ఎస్. ప్రసాద్, టి. ఎస్. నాయుడు, పై రామమూర్తిగారలకు ప్రత్యేక బహుమతులు లభించాయి. రంగాలంకరణలో "టీ కప్పులో తెరలు" కు బహుమతి లభించింది.

కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

గుంటూరులో సినీ ఎంప్లాయీస్ మహాసభ

త్వరలో జరపడానికి రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం

విజయవాడ, జూన్ 11—ఆంధ్రరాష్ట్ర సినీ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం గత 8 వ తేదీన ఇక్కడ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా వ్యాపారంలో పనిచేసే కార్మికుల మహాసభ ఈ నెలాఖరునగాని, జులై మొదటి వారంలోగాని గుంటూరులో జరపడానికి తీర్మానించారు. కార్మికులంతా వెంటనే అసోసియేషన్ సభ్యులుగావాలని, వార్షిక చందా మూడు రూపాయలు చెల్లించాలని అధ్యక్షుడు చారు.

మహాసభలో అసోసియేషన్ ఎన్నికలు జరుగుతాయి. సినిమా వ్యాపారంలో పనిచేసే కార్మిక సంఘాలన్నీ అసోసియేషన్‌కు అనుబంధంగా ఏర్పడి, అసోసియేషన్‌ను పటిష్టంగా చేయవలసినదిగా సమావేశంలో అభ్యర్థించారు.

మహాసభ ఏ తేదీన జరగేది త్వరలో ప్రకటించబడుతుంది.

విషపు కల్లుత్రాగి ముగ్గురు మృతి

బెల్లంపల్లి ప్రాంతంలో

బెల్లంపల్లి, జూన్ 11—బెల్లంపల్లి మాలగుడాలం, జూరెగామాలలో మే 30 వ తేదీన కల్లుత్రాగి ముగ్గురు గని కార్మికులు మరణించినట్లు తెలుస్తున్నది.

మాల గుడాలం నేను మాత్రం పోలీసుల దృష్టికి వచ్చింది. శవపరీక్ష జరిపింతగా విషపదార్థం వల్ల మరణించినట్లు తేలిందని అందుకు సంబంధించిన శరీరభాగాలు పెథలాజికల్ పరీక్షకు పంపబడ్డాయని తెలుస్తున్నది.

కల్లులో సీరు, క్లోరోహైడ్రయిడు అనే విషపదార్థమా కలిపి దొంగకల్లు తయారు చేసి అమ్మబడుతుందని సర్వులకు తెలిసిన విషయమే.

లింగంపల్లి స్టేషన్‌లో రైల్వే సైడింగ్‌కు ప్రారంభోత్సవం

సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ చే

హైదరాబాద్, జూన్ 11—లింగంపల్లి రైల్వే స్టేషన్‌ను, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీతో కలపుతూ కొత్తగా నిర్మించబడిన రైల్వే సైడింగ్‌కు ఇటీవల ఇక్కడ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ జె. వత్తన్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సైడింగ్ నిర్మాణం గత నవంబరు నాలుగవ తేదీన ప్రారంభమయింది. 3 7 కిలోమీటర్ల పొడవుగల ఈ రైలుమార్గం నిర్మాణానికి 16 లక్షల రూపాయలవరకు ఖర్చయింది. భారీ యంత్రాలను రైళ్ళనుంచి ఫ్యాక్టరీకి సులభంగా గొనిపోవడానికి దీనిని నిర్మించారు. ఫ్యాక్టరీ అవరణలో 9 నుంచి 10 మైళ్ళమేరకు అదనపు సైడింగ్‌లు నిర్మించడానికి నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమదారులకు ఇతోధిక రవాణా సౌకర్యాలు కలుగజేసే విషయంలో రైల్వే అధికారులు అప్రమత్తంగా వున్నట్టు ఒక అధికార ప్రతినిధి ద్వారా తెలిసింది.

ఖజీపేట, బల్లార్షా సెక్షన్‌లోని రామగుండం వద్ద గోదావరి ఒడ్డున 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన 10 మైళ్ళ పొడవుగల రైల్వే సైడింగ్‌కు గత ఏప్రిల్ నెలలో ప్రారంభోత్సవం జరిగిన విషయం పాఠకులకు విదితమే.

గత మే ఒకటవ తేదీన వనస్థలీపురం నగర్‌లోని సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ వద్ద ఒక సైడింగ్‌కు ప్రారంభోత్సవం జరిగింది.

ఇక్కడ పారిశ్రామిక రంగంలో పెక్కు కొత్త సైడింగ్‌లు నెలకొల్పడానికి ప్రతిపాదనలు గలవు. వ్రన్ సైప్ ఫ్యాక్టరీ, ఇండియా గ్రేఫైట్ మిల్స్ ప్రాజెక్టు, హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఈ పతిపాదనలలో వున్నవి.

మొన్న జరిగిన సైడింగ్ ప్రారంభోత్సవానికి భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, రైల్వే అధికారులు హాజరయ్యారు.

మూడేండ్ల ఇంజనీరింగ్ డిగ్రీ

ఆంధ్ర యూనివర్శిటీలో ఈ ఏడాదినుంచి

విశాఖపట్నం, జూన్ 11—బి ఎస్ సి పరీక్షలో కృతార్థులైన అభ్యర్థులకు సివిల్ ఇంజనీరింగ్‌లో మూడేండ్ల డిగ్రీకోర్సు, ఆంధ్ర యూనివర్శిటీలో ఈ విద్యాసంవత్సరంనుంచి ప్రారంభమవుతుంది.

కలపాడు, జూన్ 11—గుంటూరుజిల్లా కొగ్రామం పరపతి సంఘ మహాజనసభ సంఘం ఆఫీసు భవనంలో నాలుగవ తేదీన శ్రీ నాగిమోతు పిళ్ళయ్యచౌదరి అధ్యక్షతన జరిగింది. నూతన పంపత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు నాగిమోతు పిళ్ళయ్యచౌదరి (ప్రెసిడెంటు), కొత్తూరి అంకిరెడ్డి (సెక్రటరీ). దాసరి కందయ్య, చిమిలేరి రామలింగప్రసాద్, కంకణాలపాటి యల్లయ్య (పంచాయతీదార్లు).

మొన్న ఆదివారంనాడు విజయవాడలో కవిరాజమోహన్‌కు కనకాభిషేకం జరిపినప్పటి చిత్రం

కవిరాజమోహన్‌కు కనకాభిషేకం

విజయవాడలో ఘనసన్మానం

విజయవాడ, జూన్ 11—ఆంధ్ర పదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజమోహన్ ఆంధ్ర ఆయుర్వేద బోర్డుకు ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంలో సన్మాన సభ జరిగింది. శ్రీయుతులు రొంపిచర్ల రామకృష్ణమాచార్యులు, వేదాంతం రామకృష్ణమాచార్యులు గారల వేద ప్రార్థనతో సభ ప్రారంభమయింది. శ్రీ అవసరగడ్డ నాగభూషణం సభా పరిచయం చేశారు.

సభా ప్రారంభకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు ప్రసంగిస్తూ, పదేండ్ల తరిత్రలో కవిరాజ మోహన్‌గారు దాదాపు 1400 సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి పదివేల మంది వైద్యులను సమకట్ట పరచారని, రాష్ట్రంలోని అనేక సంఘాలను కలిపి ఉద్యమ వికాసానికి కృషిచేశారని, తెనాలిలో శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులాన్ని స్థాపించి ఆయుర్వేదాభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఆయుర్వేదం బోర్డు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తరువాత ఈ బాధ్యతలు మరింత గురుతరమైనవని, అందుకు శ్రీ మోహన్ కృషి చేస్తారని తాము ఆశిస్తున్నామన్నారు.

అధ్యక్షులు శ్రీ శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషను, ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాలు గురుకులముల స్థాపనకు శ్రీ మోహన్ చేసిన కృషిని ప్రస్తుతించారు.

ఆహ్వాన సంఘ తరపున డాక్టర్ పిళ్ళా అప్పలనరసయ్యశాస్త్రిగారు సూక్త పత్రాలను సమర్పించారు. శ్రీ అవసరగడ్డ నాగభూషణం సన్మాన పత్రం సమర్పించారు. గుంటూరు జిల్లా వైద్య మండలి తరపున శ్రీ పుల్లా సంతుల గవరయ్య పంతులు సన్మానపత్రం, శ్రీ షేక్ బాబా సూక్త పత్రాలను సమర్పించారు. రాష్ట్రంలోని పరిషత్తుల ఆయుర్వేద పండితులు, వైద్య శిష్యులు, వివిధ సంస్థలు శ్రీ మోహన్‌గారికి 51 జతల సూక్త పత్రాలను సమర్పించారు. అనేక మంది వైద్యులు, మిత్రులు శ్రీ మోహన్‌గారికి పుష్పమాలాలంకృతులను చేశారు.

ఆహ్వాన సంఘ వారు శ్రీయుతులు మదుపిళ్ళగిట్టి, ముమ్మనేని వెంకటరామయ్య ఇనమూరి కోటేశ్వరరావు, సుందర కనకరావు, తిప్పలూరి పట్టాభిరామయ్య, అనంట జానకిరాం మొదలైన పురప్రముఖులు ప్రత్యేక ఆహ్వానితుల సమక్షంలో వేదశ్రీనుల సభనంతో శ్రీ మోహన్‌గారికి కనకాభిషేకం చేశారు.

శ్రీ ఆయంకి వెంకటరమణయ్య ప్రసంగిస్తూ, శ్రీ మోహన్ ఆయుర్వేదానికి ముఖ్యంగా ఆయుర్వేద వైద్యులకు చేసిన సేవను ప్రశంసించారు. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ఇట్టిఆయుర్వేదనాయకునకు కనకాభిషేకాలు ఎన్నిచేసినా వారి ఆయుర్వేద సేవకు సరితూగవని అన్నారు.

డాక్టర్ వల్లూరు సుబ్బారావు ప్రసంగిస్తూ డాక్టర్ ఆకుల లక్ష్మీపతి, మధురగు విశ్వేశ్వరశాస్త్రిలాంటి ప్రముఖ ఆయుర్వేద పండితుల రచనలను అనేక శ్రమలకోర్చి శ్రీ మోహన్ ప్రచురిస్తున్నారని, వారిని గౌరవించడం ఆయుర్వేద వైద్యులు తమకు తామే సన్మానించుకొనుట అని అన్నారు.

శ్రీయుతులు మల్లెల శోభనాచలశాస్త్రి పర్తి, ఇలిపిళ్ళ అప్పారావుపాత్రుడు ప్రద్యుమ్నానంద భారతీస్వామి చిన వెంకట రామయ్యకవి, మారవపూడి వెంకటరత్నకవి, వేదాంతం రామకృష్ణమాచార్యులు, శివరావు సేతుమాధవరావు, మొదలైన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు శ్రీ మోహన్ ఆయుర్వేద సేవను అభినందిస్తూ ప్రసంగించారు.

సన్మానితులు శ్రీ మోహన్ ఉపన్యసించి సమాధానం చెప్పారు. శ్రీ అవసరగడ్డ నాగభూషణం వందన సమర్పణ చేశారు.

ఉయ్యూరులో సన్మానసభ

ఉయ్యూరు, జూన్ 11—శ్రీ కనకమేడల రంగారావు అధ్యక్షతన సభ జరిపి డాక్టర్ కొలదల సీతారామయ్యగారికి ఉయ్యూరు కిసాన్ హోమ్‌లో శ్రీ కసారావు మన్నె శేషయ్య విందు చేశారు. శ్రీ సీతారామయ్యగారికి శ్రీ రంగారావు పండితరాయల బహూకరించారు. లలిత కళలను గురించి సీతారామయ్యగారు ప్రసంగించారు. చోడవరపు జగన్మోహనరావు వందన సమర్పణ చేశారు.

స్వర్గీయ మళ్ళపూడి వెంకట్రాయుడు గారి విగ్రహావిష్కరణ

14 వ తేదీన తిమ్మరాజపురంలో శ్రీ బి. గోపాలరెడ్డి చే

కడూరు, జూన్ 11—ఇక్కడ తిమ్మరాజపురంలో శ్రీ మళ్ళపూడి వెంకట్రాయుడు మెమోరియల్ పాలిటెక్నిక్ అవరణలో స్వర్గీయ శ్రీ మళ్ళపూడి వెంకట్రాయుడు గారి విగ్రహాన్ని 14 వ తేదీన సాయంత్రం 5 గంటలకు కేంద్ర రేడియో సమాచార శాఖల మంత్రి డాక్టర్ బి గోపాలరెడ్డి ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంలో జరిగే సభకు రోటరీ గవర్నర్ శ్రీ ఎద్ది సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహిస్తారు.

ఎన్ ఎం పి. ఎం ఎడ్యుకేషన్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ శ్రీ మళ్ళపూడి హరిప్రసాద్ స్వాగత ప్రసంగం చేస్తారు.

నిడుబ్రోలు కళాశాల ఉత్తమ ఫలితాలు

బి, ఎ: బి. కాం: రెండవపార్ట్‌లో నూటికి నూరు శాతం విజయం

నిడుబ్రోలు, జూన్ 11—గత మార్చి, ఏప్రిల్ నెలలో జరిగిన ఆంధ్రయూనివర్శిటీ బి ఎ; బి కాం పరీక్షలలో స్థానిక పామర్రు పాటి బుచ్చినాయుడు కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించింది.

ఈ కళాశాల బి ఎ విద్యార్థులు ఇంగ్లీషు, తెలుగులో నూటికి నూరుమంది కృతార్థులయ్యారు. అదేవిధంగా బి కాం. రెండవ పార్టు పరీక్షలోకూడా నూటికి నూరు శాతం విద్యార్థులు కృతార్థులయ్యారని కళాశాల కమిటీ కార్యదర్శి పామర్రు పాటి బుచ్చినాయుడు తెలియజేస్తున్నారు.

సవరణ

4-6-1963 "ఆంధ్రజ్యోతి" 5 వ పేజీలో "శ్రీరామపురంలో కొత్త గ్రంథాలయానికి ప్రారంభోత్సవం" అన్న శీర్షిక కథనంలో "జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మండలి సుబ్రహ్మణ్యం" అనుటకు బదులు "తాలూకా యూత్‌కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మండలి సుబ్రహ్మణ్యం" అని తదుపరిగా మనవి. —ఎడిటర్.

గుంటూరుజిల్లాకోర్టు స్వర్ణోత్సవాలు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తిచే 30 వ తేదీన ప్రారంభోత్సవం

గుంటూరు, జూన్ 11—స్థానిక జిల్లా కోర్టు స్వర్ణోత్సవాలు 30 వ తేదీన జరుగుతాయి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి పుందారెడ్డి ప్రారంభోత్సవం చేయడానికి అంగీకరించారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా ఈ ఉత్సవాలలో పాల్గొంటారు.

ఈ సందర్భంలో ఒక "సావనీర్" ప్రచురింపబడుతుందని సావనీర్ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కనకారెడ్డి తెలియజేస్తున్నారు.

వివాహమహోత్సవాలు

విజయవాడ, జూన్ 11—'కార్మికవీర' శ్రీ కయ్యూర్ అప్పలస్వామి మనమరాలు చి॥ సౌ॥ గౌరీబాయికి శ్రీతమ్మిన గుడుమూర్తి కుమారుడు చి॥ సత్యనారాయణకు ("యంగ్ స్టార్స్ క్లబ్" ప్రెసిడెంట్) విజయవాడ కొత్తపేటలోని కన్యాదాత స్వగృహంలో ఈ నెల 8 వ తేదీ రాత్రి వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగింది.

ఈ వివాహ మహోత్సవానికి శ్రీ మదుపిళ్ళ గట్టి, మునిసిపల్ చైర్మన్ శ్రీ ఖుద్దుస్ తదితర ఇతర ప్రముఖులు హాజరైనారు.

వివాహమహోత్సవానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్, మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య, శ్రీ గొతు లక్ష్మన్న ప్రభృతులు తమ శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపారు.

* * *

హైదరాబాద్, జూన్ 11— శ్రీ దాదేవల్లి నరసయ్యగారి అన్నగారి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి కృష్ణవేణికి, చిరంజీవి విరంగయ్యకు యిచ్చి వివాహం చేసిన సందర్భంలో 5 వ తేదీ రాత్రి సికిందరాబాద్ జవహర్ నగర్ కాలనీలో విందు జరిగింది.

ఈ విందుకు నగరంలోని ప్రముఖవ్యాపారస్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో కుమారి అళాలత తలకర్ణి, కుమారి ఉషారాణి గారల గానసభ జరిగింది.

* * *

పర్లాకిమిడి, జూన్ 11—శ్రీ దొర్తి రామేశ్వరరావుగారి జ్యేష్ఠపుత్రుడు చి॥ కృష్ణమూర్తికి, శ్రీ వి వెంకట రామశాస్త్రిగారి పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి లక్ష్మీబాయికు విజయవాడ పిల్లి చాంబర్ కార్యాలయంలో మే 30 వ తేదీన వివాహం జరిగింది. ఈ వివాహాన్ని పురస్కరించుకొని శ్రీ రామేశ్వరరావు పర్లాకిమిడి టౌన్‌హాల్‌లో రెండవ తేదీన విందుచేశారు.

* * *

నెల్లూరు, జూన్ 11— శ్రీ దాసరి వెంకట సుబ్బారావుగారి తృతీయ పుత్రుడు చి॥ రామకృష్ణారావుకు శ్రీ కంచి మూర్తి వెంకట సుబ్బారావుగారి పుత్రిక చి॥ సౌ॥ సత్యవతీదేవికి ఒంగోలులో కన్యాదాత స్వగృహంలో వివాహమహోత్సవం జరిగింది.



పెన్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రధానాధికారిగా కొత్తగా నియమితులైన శ్రీ ఎల్. ఆర్. నయ్యర్

కాకినాడలో పంచదార విక్రయం

కార్డులు జారీ చేయాలని నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జూన్ 11— కాకినాడలో పంచదార పంపిణీ పరిస్థితి మెరుగుపరచడం విషయంలో గైకొనదగు కర్తవ్యం గురించి చర్చించడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ రామకృష్ణ ఇటీవల ఇక్కడ అధికార, అనధికార ప్రముఖుల సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రతివారికి గుర్తింపు కార్డులను జారీ చేయాలని, ప్రతి వార్డులోను ఇద్దరు ముగ్గురు రాజకీయ వర్తకులను నియమించాలని, ప్రతి షాపు వంద కుటుంబాలవారికి పంచదార విక్రయించే ఏర్పాట్లు చేయాలనే ప్రతిపాదనలు వున్నవి. ఇదేవిధంగా రాజమండ్రిలో కూడ కార్డులు జారీ చేయాలని నిర్ణయించడం జరిగినది. ఈ ప్రతిపాదనలు ఎంతవరకు సమంజసమో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

కార్డు పద్ధతి సమంజసమైనదని కాకినాడ సభ్యులు శ్రీ దంటు భాస్కరరావు తన అభిప్రాయాన్ని తెలిపారు.

అడుగుకు సభ్యులగల కుటుంబానికి 15 రోజులకు ఒక కిలోవంతున పంచదార ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వివాహాలకు ఈ నెలలో ప్రత్యేక కోటా ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ అంగీకరించారు.

కాకినాడకు నెలకు 500 బస్తాలు పంచదార కేటాయించారని, త్వరలోనే మునిసిపల్ కమిషనర్ కార్డులను జారీ చేస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఆకాశవాణి

గురువారం, జూన్ 13

(శక 1885 జ్యేష్ఠ 23)

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లమున వార్తలు, 6-46 భక్తిరంజని: తూము నరసింహదాస్ కీర్తనలు, ఎమ్. నాదాకళాశ్రీ, నేతి శ్రీరామశర్మ, ఎస్. సి వి జగన్నాథాచారి, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు 7.15 నేటి విశేషం. 7-20 దేశరంగం (కథనం కార్యక్రమం). 7-30 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ. 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 శేషశ్రీ గేయాలు. 8-30 కె. కిట్టన్: వేణువు. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1 00 కె కిట్టన్: వేణువు. 1-30 భారతదేశం-వైనాభూతం (రూపకం) 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6 00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు -10 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుంచి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుంచి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-41 లలిత సంగీతం, 8-51 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 అఖిల భారత రూపక కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే) 10-00 భారత నాటక రంగం (రూపకం) 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన, ఇవ గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (3355 కిలోసైకిళ్లు)

ఉ॥6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 కీర్తన గాయపడిన 571 మందికి అస్వస్థ హైదరాబాద్ ఎ వలె. మ॥ 12-3 హైదరాబాద్ సౌకర్యక్రింద గత ఏప్రిల్ నెలలో హైదరాబాద్ ఎ వలె, 1.00 నిహెచ్. పీకాంబ 11,353 రూపాయల 59 నయాపైసలు రాచారి, 1-30 హైదరాబాద్ ఎ వలె 2-00 చెలింబడినవి. ఇదిగాక 131 మందికి శాశ్వత అస్వస్థ సౌకర్యక్రింద 5093 రూపాయల 98 నయాపైసలు చెల్లించబడినవి అస్వస్థతకు గురైన వారికై ఆదరవడియున్న 54 మందికి 127 రూపాయల 33 నయాపైసలు నగదు చెల్లించారు. మార్చి నెలలో 415 వివాహాలు జరిగినవి. ఏప్రిల్‌లో 416 వివాహాలు జరిగాయి

ఆరోగ్య సౌకర్యం కింద అదే నెలలో 1 026 మందికి 1,18 330 రూపాయల 86 నయాపైసలు నగదు చెల్లించబడినవి. తీరు, మానసిక తదితర వ్యాధులతో బాధపడుతున్న 226 మందికి 34 66 రూపాయల 14 నయాపైసలు చెల్లించబడినవి.

ప్రమాతి సౌకర్యం క్రింద అదేనెలలో 92 మందికి 34,881 రూపాయల 7 నయాపైసలు చెల్లించారు.

9-30 వారికి పరిహద్దులేదు డాక్యుమెంటరీ రూపకం (రెకార్డెడ్) 10-30 ఆంగ్లంలో వార్తలు. 10-35 వాతావరణ సూచన. ఇవ గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416 7 మీ, 720 కిలోసైకిళ్లు

ఉ॥ 6-45 మంగళగానం, 7-05 వాద్య సంగీతం. 7-30 త్యాగరాజ కీర్తనలు: వయోలిన్. 8-00 మధురగీతం. మ॥ 1-00 మహిళాసమాజం (స్త్రీల కార్యక్రమం) 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి. సా॥ 5-30 టి. కృష్ణస్వామి: నాదస్వరం. 6 10 గీతమంజరి. 6-30 రేడియో న్యూస్ రీల్, 6-40 వాద్య సంగీతం. 9 00 నాగలక్ష్మి కృష్ణన్, 9-30 వందిత్ రవిశంకర్: సితార్. అల్లరఖా, తబ్లా. 10-30 వాతావరణ సూచన ఇవ గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్. 6-35 కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-46 భక్తిరంజని. 6 55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రమత్తాంశం, 7-20 హిందూస్థానీ సంగీత శకలం: దేశభక్తి పాటలు. 7-30 ఆర్. జానకిదేవి: గీతావళి. 7-45 మధుర మణి అయ్యర్. 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 విజయవాడ వలె. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-30 లలిత సంగీత్: ఆర్. సరోజిని, ఘటసాలి, 1-50 తెలుగు వార్తలు, 2-00 హైదరాబాద్ బి వలె సా॥ 5.00 సాంఘిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 5-05 ప్రాంతీయ వార్తలు. 6-00 ఆంగ్లంలో వార్తలు, 7-30 హైదరాబాద్ బి వలె, 7-45 రాగం, తానం పల్లవి (మద్రాస్ నుంచి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-45 థియేటర్ జోక్: ఆమీర్‌ఖాన్, 8-55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు 9 30 మద్రాస్ ఎ వలె 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన. ఇవ గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

411 3 మీ (1,430 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీతమంజరి. 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 1-00 కదంబం. 1 30 ఆంగ్లమున వార్తలు. 1 40 గీతమంజరి, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 ఆంగ్లమున వార్తలు. 6-20 స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-35 త్యాగరాజన్ వయోలిన్. 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషాలు: లలిత విద్వాంసులు. 7-30 నాగలక్ష్మి కృష్ణన్. 7-45 రాగం, తానం, పల్లవి. మదురై మణి అయ్యర్. 8-10 గోకులం కోవిల పాటలు. 8-55 నేటి విశేషాలు. 9 00 ఆంగ్లమున వార్తలు 9 30 మద్రాస్ ఎ వలె 10-30 ఆంగ్లంలో వార్తలు. 10-35 వాతావరణ సూచన. ఇవ గణ మన

ప్రజాస్వామ్య సోషలిస్టు శక్తులతో సమైక్యం

తమ పార్టీకి అంగీకారమేనని ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ తీర్మానం

పి.ఎస్.పి. నూతన అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా శ్రీ ఎస్. ఎమ్. జోషి, శ్రీ ప్రేమ్‌భాసిన్‌ల ఎన్నిక

భోపాల్, జూన్ 11—

సోషలిస్టు శక్తుల సమైక్యం పట్ల తమ పార్టీ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ అన్ని ప్రజాస్వామ్య సోషలిస్టు శక్తులతో సమైక్యం తమకు ఇప్పటికీ ఆమోదకరమని ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ నిన్న ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నది.

పి ఎస్. పి జాతీయ మహాసభ మూడు రోజుల సమావేశం నిన్నటితో ముగిసింది.

ప్రజా సోషలిస్టు పార్టీ అభివృద్ధి నిరోధక శక్తులు, జాతి వ్యతిరేక శక్తులతోమాత్రం నియమ రహితమైన పొత్తు కదుర్చుకొనజాలదని ఈ తీర్మానంలో పేర్కొనబడింది

ప్రస్తుతపరిస్థితులలో ప్రజాసోషలిస్టుపార్టీని సమర్థవంతమైన ప్రజాస్వామ్య సోషలిస్టు పక్షంగా రూపొందించడంకంటె గత్యంతరం లేదని దీనిలో తెలుపబడింది.

అంతకముందు పార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదించిన ముసాయిదా ఆధారంగా రూపొందించిన ఈ తీర్మానంలో దేశంలోని అన్ని ప్రజాస్వామ్య సోషలిస్టు శక్తుల సమైక్య సాధనకు సార్థకమయిన కార్యక్రమాన్నంతటిని తీసుకొనడానికి జాతీయ కార్యవర్గానికి అధికారం ఇస్తూ శ్రీ రామవీరసింగ్ ప్రతిపాదించిన సవరణను చేర్చారు.

మరి మూడు సవరణలనుకూడా ఆమోదించారు

1962 ఏప్రిల్‌లో పాట్నాలో జరిగిన పి. ఎస్ పి కార్యవర్గ సమావేశం నాటినుంచి సోషలిస్టుపార్టీ ఎ. ఎస్. పి. ల విలీనం సమస్యపై జరిగిన చర్చల వివిధ దశలను సూచించి ఈ తీర్మానంలో ప్రస్తావిస్తూ, సోషలిస్టు సమైక్యానికై కృషిని కొనసాగించడానికి బదులు పి ఎస్. పి. సమైక్యాన్ని తిరస్కరించి సోషలిస్టు పార్టీ ప్రతినిధి ఒకరు ఇటీవల స్వతంత్రపార్టీ జనసంఘాలతో పొత్తుకు అభ్యర్థి చారని పేర్కొన్నది.

సోషలిస్టు పి ఎస్. పి. సమైక్యానికి పి ఎస్ పి తీవ్రంగా కృషి చేసిందని. ఇప్పటికి ఇది ఇదివరకే అమోదకరమే నని ఈ తీర్మానం తెలియజేసింది.

ఈ చర్చలో పాల్గొన్న మూడు వేల మంది ప్రతినిధులు సోషలిస్టు శక్తుల సమైక్యం అవశ్యకతను అంగీకరించారు, అయితే కొంతమంది మాత్రం ఈవిషయంలో పార్టీ వైఖరిని విమర్శించారు.

శ్రీ ఎస్ ఎం జోషి ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆత్మగౌరవం ప్రాతిపదికపై సోషలిస్టు పార్టీతో సమైక్యాన్ని పి. ఎస్. పి. కోరుతున్న దన్నారు.

డాక్టర్ లోహియా ఇటీవల చేసిన విమర్శలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, డాక్టర్ లోహియా పి ఎస్. పి. నాయకత్వాన్ని అనుమానించారని ఆత్మగౌరవాన్ని త్యజించి పి ఎస్ పి వారితో సమైక్యం కాజాలదని చెప్పారు

ప్రజాసోషలిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీల సమైక్యానికి పి ఎస్. పి తీవ్రంగా కృషి చేసిందని కాని సోషలిస్టుపార్టీయే ఏ అవకాశాలు లేకుండా చేసిందని, పి. ఎస్. పి కాంగ్రెస్ ఏజంటుగా పిలిచే సాహసానికి కూడా అది పూనుకున్నదని శ్రీ జోషి అన్నారు.

పి. ఎస్. పి. అధ్యక్షునిగా శ్రీ ఎస్. ఎమ్. జోషి ఎన్నిక

అఖిల భారత ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడుగా శ్రీ ఎస్ ఎం. జోషి. ప్రధాన కార్యదర్శిగా శ్రీ ప్రేమ్ భాసిన్ నిన్న ఎన్నికైనారు.

చిన్నరాత్రి ఇక్కడ ముగిసిన పి ఎస్. పి జాతీయ మహాసభలో బ్యాలట్ ద్వారా పార్టీ అధ్యక్షుని ఎన్నిక జరిగింది.

శ్రీ జోషికి 238 వోట్లురాగా, ఆయనతో పోటీచేసిన శ్రీ కామత్‌కు 84 వోట్లు వచ్చాయి

శ్రీ ప్రేమ్‌భాసిన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

ఇక్కడ పి. ఎస్ పి జాతీయ మహాసభకు హాజరైన ప్రతినిధులు ఎంతగా కోరి చెప్పటికి పార్టీ నాయకత్వం వదలని కొనసాగించడానికి శ్రీ అశోక్ మెహతా విరమించారు.

పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక జరగడానికి ముందు. అధ్యక్ష పదవికి తిరిగి ఎన్నుకొనడానికగా, జాతీయ కార్యవర్గంలో సభ్యులుగా వుండడానికిగా శ్రీ అశోక్ మెహతా అంగీకరించినట్లు తెలుస్తున్నది.

శ్రీ అశోక్ మెహతా ఈ సందర్భంలో ప్రతినిధుల నుద్దేశించి మాట్లాడుతూ, తమ స్వంత నిర్ణయాలు అమలుకు అడ్డువచ్చే కార్యలేవీ తీసుకొనరాదని కోరారు

గతంలో పార్టీకి తన జీవితకాలం సేవ చేశానని, ఇక ముందు కూడా చేయగలనని అయితే ఇప్పుడు తాను ఇతరులను అనుసరించి మాత్రమే పోగలనని ఆయన చెప్పారు.

సైనిక దళాలకు పి. ఎస్. పి. అభినందనలు

మన సరిహద్దులలో కావలా వుండి దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తున్న సైనిక దళాలకు పి. ఎస్. పి. తన అభినందనలు తెలియజేసింది.

రక్షణ రంగాలలోను, ప్రాంతీయ సైన్యంలో చేరవలసిందిగా యువకులకు ఇది విజ్ఞప్తి చేసింది.

సైనికుల కుటుంబాల సంరక్షణ పట్ల శ్రద్ధ తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేసింది.

రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఇటీవల అగ్రశ్రేణి ప్రాంతాలలోని సైనికులను కలుసుకొనడానికి వెళ్ళినప్పుడు మంచుతో కప్పబడివున్న మార్గాన్ని దాటుతున్న దృశ్యం

మొత్తం దేశానికి ఒకే నీరా విధానం

ఖాదీ కమిషన్ నియమించిన సంఘం నవంబర్‌లో నివేదికనుసమర్పించగలదట

హైదరాబాద్‌లో మంత్రి శ్రీ అప్పారావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 11—

నీరా తయారీ విషయంలో ఒకే విధమైన నిబంధనలను రూపొందించడానికి అఖిల భారత ఖాదీకమిషన్ నియమించిన ప్రత్యేక సంఘం తన నివేదికను నవంబర్‌లో సమర్పిస్తుంది.

రాష్ట్ర మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు నేడీ విషయాన్ని విలేకరులకు తెలియజేస్తూ ఖాదీ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. అయ్యదేవరం అధ్యక్షతనగల ఆ సంఘం నిన్న ఇక్కడ మూడవసారిగా సమావేశమైనదని రాష్ట్రంలోని గీత కార్మికుల సంస్థలనుంచి, నీరా సమస్యకు సంబంధించిన ఇతరులనుంచి సాక్ష్యాన్ని సేకరించినదని చెప్పారు. ఈ సంఘంలో శ్రీ అప్పారావుకుకూడా సభ్యత్వం వుంది.

సంఘం తిరిగి ఆగస్టులో కలకత్తాలో సమావేశ మవుతుందని నవంబర్‌లో తన నివేదికను ఖాదీ కమిషన్‌కు సమర్పించే ముందుగా బెంగుళూరులో కూడ సమావేశం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ సంఘంలో శ్రీయుతులు నాగప్పచెట్టి (మైసూరు) జగలాల్‌చౌదురి (బీహార్) మనూభాయ్ పటేల్ (గుజరాత్ ఉపమంత్రి) ఆర్. కె పాటిల్, వి సుబ్రహ్మణ్యం గణపతి నాయక్ (సంఘం కార్యదర్శి) గారలు కూడా వున్నారు.

మాజీమంత్రి శ్రీ అనగాని భగవంతరావు రాష్ట్రీయాదీబోర్డు మాజీకార్యదర్శి శ్రీ టి. సాంబయ్య. ఖాదీబోర్డుకు ఇటీవలకు కార్యదర్శిగా వున్న నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ రాజగోపాల్ ప్రభృతులు నిన్న సంఘం ముందు సాక్ష్యం ఇచ్చినవారిలో వున్నారు.

సంఘంలోని ప్రతినిధ్యానికి రెండురాష్ట్రాలలో దర్యాప్తు జరపవలసిన బాధ్యత వున్నదని, తాను మద్రాసు, మైసూరు రాష్ట్రాలను గురించి ఒక నివేదికను అందజేశానని, శ్రీ నాగప్పచెట్టి, ఆంధ్ర, ఒరిస్సాలలోని నిబంధనలను గురించి పరిశీలన జరపారని శ్రీ అప్పారావు తెలియజేశారు.

ప్రభుత్వం డిస్టిలరీలలో తయారవుతున్న సారాయం నాణ్యాన్ని పెంచడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నవని, ఈ విషయంలో అవసరమైతే విదేశీ నిపుణుని సలహాను తీసుకొనగలమ అయన అన్నారు.

చిత్తూరు జిల్లాలో 15 వేల ఎకరాలలో పండుతున్న ద్రాక్ష నుంచి మేలిరకం సారాయాన్ని ఉత్పత్తి చేయడానికి హెచ్చుగా అవకాశాలు వున్నవని, ద్రాక్ష సారాయం ఉత్పత్తికి అనుమతింప వలసిందిగా ప్రైవేటు పారిశ్రామికుల లొకరు కోరారని ఆయన తెలిపారు.

బస్సు ప్రయాణీకునకు ఘోరప్రమాదం

బందరు-విజయవాడ మార్గంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జూన్ 11—బందరు ఆర్. టి. సి. డిపోకు చెందిన ఒక బస్సు బందరు నుంచి విజయవాడ వెడుతుండగా కంకిపాడు వద్ద ఒక లారీ ఎదురుగా వచ్చి బస్సు ప్రక్క అమర్చుని వెళ్ళిన పరితంగా ఒకరి చెయ్యి విరిగి క్రిందపడిన సంఘటన తెలియవచ్చింది.

క్షతగాత్రుడు బందరు తాలూకా తవిసి పూడి గ్రామ నివాసియని, ఆయన పేరు తోట దశరథరామయ్య అని తెలుస్తున్నది.

ఈ నెల 7 వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకు ఈ వర్షమాదం సంభవించింది. దశరథరామయ్య బందరులో బస్సు ఎక్కి విజయవాడ వెళ్తున్నాడు. చెయ్యి బయటకు పెట్టి విదిల్చిపోయా వుండగా ఒక లారీ ఎదురుగా వచ్చి ఆర్. టి సి. బస్సును ఆనుకొని వెళ్ళిన పరితంగా ఆయన కుడిచెయ్యి అక్కడికక్కడే విరిగి రోడ్డుమీద పడిపోయింది.

క్షతగాత్రుని వెంటనే విజయవాడ వర్షిత్వ ఆసుపత్రిలో చేర్చారు విరిగి పడిపోయిన చేతిని కంకిపాడు పోలీసులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. విజయవాడ నుంచి ఆర్. టి. సి. అధికార్లు వర్షమాదం సంభవించిన వర్షదేశానికి వెళ్ళి పరిశీలించారు దర్యాప్తు జరుగుతున్నది.

శ్రీ చింతా పెదనందయ్య మృతి

మోరి, జూన్ 11—రాజోలు తాలూకా మోరి వాస్తవ్యులు శ్రీ చింతా పెదనందయ్య ఇటీవల మృతి చెందారు. వీరి వయస్సు 74 సంవత్సరాలు. వీరు మోరి గ్రామంలో మహాత్మాగాంధీపార్కు నిర్మాణానికి ఎంతో కృషి చేశారు.

వీరు అనేక కాత్రీయ విషయాలను కనుగొని పెక్కు మన్ననలు పొందారు.

రాజధానిలో

హైదరాబాద్, జూన్11—సీతాఫల్ మండి గ్రంథాలయం అధ్యక్షుడ్గా ఇటీవల గ్రంథాలయంలో రీడరుగా పనిచేస్తున్న శ్రీమాన్ రావు ఆధ్వర్యంలో శ్రీ విడదవోలు వెంకట చెలమచెర్ల రంగారావ్యులుగారిని అభినందించడానికి రెండవ తేదీన విద్యానగరంలో జరిగిన సమావేశానికి పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు వంకలు అధ్యక్షత వహించారు. శ్రీ గరికపాటి లక్ష్మీకాంతశాస్త్రి రంగాచార్యులవారి కాశ్మీర్ శాలువతో సత్కరించి, తాము సంస్కృతమున రచించిన "పద్మజపతిస్తు" కృతిని అంకితమిచ్చారు.

శ్రీయుతులు విడుదవోలు వెంకటరావు దానాది సత్యనారాయణ కె. వి. ఆర్. నరసింహము (ఆంధ్ర విశ్వవిద్యాలయము) బండపల్లి లక్ష్మీ రంజనం మొదలైనవారు శ్రీ రంగాచార్యుల వారి పాండిత్య సౌశీల్యాదులను ఉగ్గడిస్తూ ఉపన్యసించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో రీడరుగా పనిచేస్తున్న శ్రీమాన్ రావు ఆధ్వర్యంలో శ్రీ విడదవోలు వెంకట చెలమచెర్ల రంగారావ్యులుగారిని అభినందించడానికి రెండవ తేదీన విద్యానగరంలో జరిగిన సమావేశానికి పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు వంకలు అధ్యక్షత వహించారు. శ్రీ గరికపాటి లక్ష్మీకాంతశాస్త్రి రంగాచార్యులవారి కాశ్మీర్ శాలువతో సత్కరించి, తాము సంస్కృతమున రచించిన "పద్మజపతిస్తు" కృతిని అంకితమిచ్చారు.

శ్రీయుతులు విడుదవోలు వెంకటరావు దానాది సత్యనారాయణ కె. వి. ఆర్. నరసింహము (ఆంధ్ర విశ్వవిద్యాలయము) బండపల్లి లక్ష్మీ రంజనం మొదలైనవారు శ్రీ రంగాచార్యుల వారి పాండిత్య సౌశీల్యాదులను ఉగ్గడిస్తూ ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ అదిమజాతి సేవాసంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, జూన్ 11 — ఆంధ్రప్రదేశ్ అదిమజాతి సేవాసంఘం కార్యవర్గానికి సేవాసంఘం అధ్యక్షులు శ్రీ హెచ్. సి. హెడా (ఎం. పి) ఈ దిగువ వారిని నియమించారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ బి. రాజదేవ్. (ఎం. ఎల్ ఎ) కార్యదర్శిగా శ్రీ ఎస్. ఆర్. పవాపర్, కోశాధికారిగా శ్రీ ఎర్రా సత్యనారాయణ (ఎం. ఎల్. సి) మరి 18 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

న్యూఢిల్లీ, జూన్ 11—ప్రస్తుత సంవత్సరంలో నియా ప్రాజెక్టుపై వ్యయ పరచడానికి పంజాబ్ ప్రభుత్వానికి కేంద్ర నీటి పారుదల విద్యుత్శక్తి శాఖ 31 లక్షం రూపాయల ఋణాన్ని మంజూరు చేసింది.

ఇంతవరకు ఈ ప్రాజెక్టు కేంద్రం 10.46 కోట్ల రూపాయలను అప్పుగా యిచ్చింది.

కరాన్‌పురా బొగ్గు గనులు

త్రవ్వకానికై ఇండియా, ఫ్రాన్సుల మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 11— బీహార్‌లోని కరాన్‌పురా గనులలో బొగ్గును త్రవ్వేందుకు ఇండియా, ఫ్రాన్సులమధ్య ఒక ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం రీత్యా ఫ్రాన్సులో విరివిగా అమలులో వున్న పద్ధతులను అనుసరించి కరాన్‌పురా గనులలోని మందమైన బొగ్గు పొరను త్రవ్వుతారు. ఇందుకు కావలసిన పరికరాలను నిపుణులైన వడవారిని ఫ్రాన్సు సప్లయి చేస్తుంది.

ఈ ఒప్పందంపై కేంద్ర ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమూర్తి ఫ్రెంచి రాయబారి కార్యాలయం ఆర్థిక వ్యవహారాలశాఖాధికారి శ్రీ జె. బెర్నార్డ్‌లు సంతకాలు చేశారు.

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ ఫ్రెంచి గనుల సంస్థకలసి ఈ ఒప్పందానికి సంబంధించిన పథకాన్ని అమలు జరుపుతాయి

కౌలుదారీ బిల్లు

జాయింట్ సెలెక్ట్ కమిటీ సమావేశం

హైదరాబాద్, జూన్ 11— ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లు (1962) పరిశీలించే జాయింట్ సెలెక్ట్ కమిటీ వచ్చే సమావేశం ఇక్కడ శాసనసభ భవనంలోని కమిటీ కార్యాలయంలో 25వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది. కమిటీ 26వ తేదీన కూడా సమావేశ మవుతుంది.

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాద్, జూన్ 11—శ్రీ నీలం సంజీవరెడ్డి 15 వ తేదీన సాయంత్రం ఇక్కడనుంచి బయలుదేరి అన్నవరం వెడతారు. ఆయన 16 తేదీన కాకినాడలో జరిగే కో-ఆపరేటివ్ యూనియన్ మహాసభలో పాల్గొని, సామర్లకోట మీదుగా 17 వ తేదీ రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు.

కిందటి సోమవారంనాడు జరిగిన గని ప్రమాదంలో మరణించిన ఏ మిషిమంది కార్మికుల కుటుంబాలకు తాత్కాలిక సహాయం మొత్తంగా వందరూపాయల చొప్పున మంజూరు చేయడానికి బీహార్‌లోని కర్గాలి గనుల మేనేజిమెంట్‌వారు సిద్ధపడినట్టు ధన్‌బాద్ వార్త.

ధరవరలు

టాలియన్ మార్కెట్

అయిదు 1 కిలోగ్రా	225 00
10 గ్రా	2 30

ధాన్యం

సాత అక్కుళ్ళు ధాన్యం 75 కె జిలు	27-00
కొత్తవి	26.00
సాతఅక్కుళ్ళుబియ్యం 100 కె.జిలు	57-00
కొత్త అక్కుళ్ళు .. 100 కె. జిలు	54 00
సాత యన్. కె. కె. ధాన్యం ..	39-00
సాత 24 నెంబరు ధాన్యం ..	33-00 34-00
కొత్తఅక్కుళ్ళుధాన్యం 75 ..	బుగల 25-75
సాతి యన్. కె. కె. .. 100 కి	62-00
సాత నెంబర్లు .. 100 కి	73-00

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో కొత్తవి	175-00
పాతవి	215-00
కాకినాడలో కొత్తవి	155 00
పాతవి	190-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	155-00
పంపులు	190-00
పాలకొల్లులో కొత్తవి	155-00
పాతవి	195-00

కొంపెల్లు మార్కెట్

ఆముదం	162.50
వేరుశనగ	229 62
బియ్యపుగింజలు	97 75
పత్తి గింజలు	104 00

వైద్య విద్వాన్ పరీక్షా ఫలితాలు

విజయవాడ, జూన్ 11—గత ఏప్రిల్ నెలలో జరిగిన ఆంధ్రాయుర్వేద పరిషత్తు వారి "వైద్య విద్వాన్" పరీక్షలలో ఈ దిగువ నెబడ్డ కల పరీక్షార్థులు ఉత్తీర్ణులైనట్టు పరీక్ష కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

2 4 20 29 37 39 65 69 71 80 83 91 98 100 08 10 12 18 39 43 52 61 62 70 77 219 21 23 24.

తెనాలి, గుంటకల్లు కేంద్రముల ఫలితములు ప్రస్తుతము అపి ఉంచబడినవి.

తూర్పు పాకిస్తాన్ ఆర్థికమంత్రి మహమ్మద్ హాఫీజ్ రహ్మాన్ జూన్ 9 వ తేదీన అసెంబ్లీలో 1963-64 వ సంవత్సరానికి 100.85 కోట్ల రూపాయల మేరకు బడ్జెటు అంకనాలను ప్రతిపాదించినట్టు ఢాకా వార్త.

క్రీడాభిరామం:

మొదటి వెస్టు పోటీలో పది వికెట్ల తేడాతో వెస్టు ఇండీస్ విజయం

మాంచెస్టర్, జూన్ 11—

ఇంగ్లండ్, వెస్టు ఇండీస్ జట్టుల మధ్య నిన్న ఇక్కడ ముగిసిన మొదటి క్రికెట్ టెస్టు పోటీలో వెస్టు ఇండీస్ పది వికెట్ల తేడాతో గెలిచింది.

ఇంగ్లండ్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 296 పరుగులు చేసింది. అంటే వెస్టు ఇండీస్ గెలవడానికి ఒక పరుగు మాత్రమే చేయవలసివుంది

వెస్టు ఇండీస్ జట్టులో స్పిన్‌బౌలర్ గిల్స్ అరు ఇంగ్లండ్ వికెట్లను నష్ట పరిచాడు. 46 ఓవర్లు బౌల్ చేసి 98 పరుగులకు అరు వికెట్లు నష్టపరిచాడు. ఆ 46 ఓవర్లలోను 16 మెయిడన్‌లు.

ఈ పోటీ ముగిసిన తర్వాత పత్రికా గోష్ఠిలో ప్రసంగించడానికి రెండు జట్టుల కెప్టెన్‌లలో ఎవరూ అంగీకరించలేదు.

శనివారం నాడు ఆట ముగిసేసరికి ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసిన ఇంగ్లండ్ జట్టు ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకొనడానికి 131 పరుగులు చేయవలసి వచ్చింది

స్టీవర్ట్ చాలా ప్రతిభావంతంగా బ్యాట్ చేశాడు కాని బారింగ్టన్ 8 పరుగులకు గిల్స్ బౌలింగ్‌తో ఔటయ్యాడు.

బోయ్‌కట్ విరామ సమయం ముగిసిన తర్వాత ఇంగ్లండ్ బ్యాటింగ్ చాలా ఆకర్షణీయంగా వుంది. ఏడు బౌండరీలతోసహా 35 పరుగులు చేసిన ఇ ఆర్. డెక్స్‌టర్ గిల్స్ బౌలింగ్‌తో ఔటయ్యాడు

రెండవ టెస్టు పోటీకి కెప్టెన్‌గా రావలసిందిగా టెడ్ డెక్స్‌టర్‌కు ఆహ్వానం

లండన్‌లో జరుగబోవు రెండవ టెస్టు పోటీలో ఇంగ్లండ్ జట్టుకు కెప్టెన్‌గా వుండవలసిందిగా టెడ్ డెక్స్‌టర్‌ను ఆహ్వానించినట్టు ఇక్కడ అధికారికత్వం ప్రకటించారు.

స్కోర్ వివరాలు:

వెస్టు ఇండీస్ (మొదటి ఇన్నింగ్స్) 601

ఇంగ్లండ్ (మొదటి ఇన్నింగ్స్) 205

ఇంగ్లండ్ (రెండవ ఇన్నింగ్స్): స్టీవర్ట్ 87, ఎడ్రిచ్ 38, అండ్రూ 15, బ్యాకింగ్టన్ 8 కాడ్రిక్ 12, ఇ ఆర్. డెక్స్‌టర్ 35, క్లాస్ 32, టిట్మస్ 17, అలెన్ 1 ట్రూమన్ (నాటౌట్) 29. స్టారం 7, ఎక్‌స్ట్రాలు 15-మొత్తం 290

వెస్టు ఇండీస్ (రెండవ ఇన్నింగ్స్) హంట్ (నాటౌట్) 1, కారీ (నాటౌట్) 0 మొత్తం 1.

థామస్ కప్ బాడ్మింటన్ పోటీలు

న్యూజిలెండ్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 11— థామస్ కప్ బాడ్మింటన్ పోటీలలో ఇండియా, దక్షిణ కొరియా, న్యూజిలెండ్ జట్టులు పాల్గొనవలసి వుంటుందని అయన చెప్పారు.

ఇండియా, దక్షిణ ఆఫ్రికా పోటీ ఇండియాలో జరగవలసి వుంది. అయితే ఈ పోటీ తాము ఏర్పాటు చేయవలసిందిగా భారత్ బాడ్మింటన్ అసోసియేషన్ వారు తెలియజేశారు. దక్షిణాఫ్రికా అసోసియేషన్ కూడా తమ అసమర్థతను వెల్లడించడంవల్ల ఈ విషయాన్ని అంతర్జాతీయ బాడ్మింటన్ సమాఖ్యకు తెలియజేయడం జరిగింది.

బందరులో చదరంగం పోటీలు

శ్రీ పి. తిలక్‌చే అసమాన ప్రతిభ ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జూన్ 11—స్థానిక జీవిత బీమా సంస్థ ఎంప్లాయీస్ క్లబ్ వారు గత 31 వ తేదీన చదరంగం ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించారు.

శ్రీ పి. తిలక్ ఒకేసారిగా 10 మంది ఆటగాండ్రతో ఆడి, తమ అసమాన ప్రతిభను ప్రదర్శించారు. ఆయన ఎనిమిది మందిని గెలిచారు. శ్రీయుతులు ఎం, లక్ష్మీనారాయణ, పి. టి. ఎస్. మూర్తి గారలపై ఓడిపోయారు.

దక్షిణ రైల్వే స్టేషన్‌మాస్టర్ల సదస్సు

విజయవాడ, జూన్ 11 — స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లు ఎదుర్కొంటున్న అనేక యిబ్బందులను గురించి తర్చించి, ఉద్యోగ పరిస్థితులు మెరుగు పడడానికి తగు సూచనలిచ్చే నిమిత్తం దక్షిణ రైల్వేలోని స్టేషన్‌మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల ప్రత్యేక సదస్సు 19 వ తేదీన విజయవాడలో జరుగుతు దని శ్రీ పీటర్ అల్వారిస్ కూడా సదస్సులో పాల్గొంటారని కన్వీనర్స్ శ్రీయుతులు ఎస్. సాంబశివమ్, కె. ఎస్. ఎస్. మూర్తి గారలు తెలియజేస్తున్నారు.

దిసర్కార్స్ పాలిటెక్నిక్, మచిలీపట్టణం.

(స్థాపితం : 1956)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలలో, సివిల్ & మెకానికల్ ఇంజినీరింగ్ శాఖలలో, లోయర్ & హయ్యర్ గ్రేడ్ కోర్సులకు శ్రేష్ఠమైన శిక్షణ యివ్వబడుచున్నది. కనీసార్హత ఎస్ ఎస్ ఎల్. సి. పాస్. ఈ పరీక్షలలో పుత్తీర్ణులైనవారికి కేంద్ర, రాష్ట్ర గవర్నమెంటు ఇంజినీరింగ్ శాఖలలోను, హైవేస్. జిల్లా పరిషత్, పబ్లిక్ హెల్త్, రైల్వేస్, మైనర్ యిరిగేషన్ తదితర డిపార్టుమెంట్లలోను రూ. 100 పైగా జీతములు గల ఉద్యోగములు గ్యారంటీగా దొరకగలవు. గొప్ప విద్యార్హతలు గలిగి, అనుభవశాలురైన యింజనీర్లచే నడిపింపబడుచు రాష్ట్ర మంతటిలో హెచ్చు పలితములు, ఫస్టు క్లాసులు పొందుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థ. ప్రాస్పెక్టస్ : రూ. 1/-

ఎన్. టి. జ్ఞానప్రకాశం, ఎం.ఇ., ఎ.ఎం.ఐ.ఇ.,
ప్రిన్సిపాల్.

పిల్లలకడుపునొప్పులుత్వరలోనివారించును

గ్రైపావిల్
(గ్రైప్ మిక్చర్)

'ఆవరల్' కాని ప్రాణత్వ

మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,

మర్చెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1.

బ్రాంచీలు:

బొంబాయి, మద్రాస్, న్యూఢిల్లీ, విజయవాడ, శ్రీనగర్, పాట్నా, కాన్పూర్, జైపూర్ సిటి, జబల్‌పూర్, హైదరాబాద్, గౌహతి, ఎర్నాకులం, కటక్, లుధియానా, బెంగుళూరు, మరియు అహమ్మదాబాద్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2 Editor: Mudiganti Venkataswararao